

## ఆదివాసీలది త్యాగాల, గాయాల చరిత్ర

- మంత్రి ధనసరి సీతక్క
- కొమరం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు
- లక్ష్మీనగరం ఎస్టిఐ సెంటర్ నుండి ములకపాడు కుమ్రం భీమ్ జంక్షన్ వరకు వేలాది మందితో భారీ ర్యాలీ
- అలరించిన కొమ్ము డోలు ఆదివాసి నృత్యాలు

14లో..



# మనం ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

www.manamepaper.com | శుక్రవారం | 23 | అక్టోబర్ | 2026 | పేజీలు : 20



## జిల్లా అభివృద్ధి కోసం స్పష్టమైన లక్ష్యాలతో పనిచేయాలి

- కలెక్టర్ దివాకర టిఎస్
- ఆరు నెలల్లో స్వల్పకాలిక లక్ష్యాలు 100 శాతం పూర్తి చేయాలి
- విద్య, వైద్యం, నైపుణ్య శిక్షణ, పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి
- మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెంచాలి
- అన్ని శాఖల అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించి పలు సూచనలు చేసిన కలెక్టర్

2 లో

## ఇందిరమ్మ వివక్షపై భగ్గుమన్న విపక్షం..



- ప్రజా పాలన కాదిది కాంగ్రెస్ పాలనే
- కండువ కప్పుకుంటేనే అర్హుడా...?
- రాజకీయ వివక్షను మానుకోండి
- వామపక్ష, బిఆర్ఎస్ నాయకులు
- కలెక్టరేట్ ఎదుట ధర్నా, ఆందోళన, కలెక్టర్‌కు వినతి

**ఖమ్మం, అక్టోబర్ 22(మనం బ్యూరో) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం చూపెడుతున్న రాజకీయ వివక్షపై విపక్షాలు భగ్గుమన్నాయి. వామపక్షాలు బిఆర్ఎస్ నేతృత్వంలో గురువారం భారీ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా ధర్నాచౌక్‌లో ఎంఎల్సీ తాతా మధు అధ్యక్షతన ఆందోళన కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు మాట్లాడుతూ రాజకీయ వివక్షను మానుకోకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని అసలైన అర్హులకు ఇండ్లు దక్కే వరకు

- మిగతా 5లో..



# భద్రాద్రి కలెక్టర్ అంకిత్ కార్యదీక్ష..



### 238 రోజుల పాలనలో జిల్లా బాస్ ప్రత్యేక ముద్రపై స్పెషల్ ఫోకస్

### ప్రగతి పథంలో భద్రాద్రి



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 22 (మనంప్రతినిధి) :** అధికార దర్పం కాదు..బాధ్యతల నిర్వహణ ! ఆర్భాటపు సమీక్షలు కాదు.. అనునిత్యం క్షేత్రస్థాయి పర్యటనలు .. కార్యాలయాలకే పరిమితం కాని పాలన..ప్రజల చెంతకే వెళ్లే పరిపాలన ... తప్పు చేస్తే ఉపేక్షించని కఠిన వైఖరి.. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపే కార్యదక్షత.... ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి పాఠశాలల వరకు ఆకస్మిక తనిఖీలు.. భూ సమస్యల నుంచి ప్రజావాణి అర్జీల వరకు పరిష్కారమే లక్ష్యంగా అడుగులు, గోదావరి వరదల ముప్పులో ప్రజలకు రక్షణ కవచం.. భద్రాద్రి రామాలయ పునరుద్ధరణలో నిరంతర పర్యవేక్షణ , ప్రభుత్వ పాలనలో పారదర్శకతకు పట్టం.. సమాచార హక్కు చట్టం అమలులో రాష్ట్రస్థాయి అవార్డుతో జిల్లాకు కీర్తి కిరీటం, బాధ్యతలో రాజీ లేదు.. ప్రజాసేవలో అలసత్వం లేదు.. పాలనలో పారదర్శకతకు వెనుకడుగు లేదు, ఆయనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్....

**238 రోజుల్లోనే..**

**అభివృద్ధిపై అంకిత్ మార్క్ ..**

బాధ్యతలు చేపట్టి ఏడాది కూడా కాలేదు.. అప్పుడే పాలనలో

- మిగతా 2లో..





# జిల్లా కలెక్టర్ అంకిత్ కార్యదీక్ష...

(మొదటిపేజీ తరువాయి)

తనదైన ముద్ర వేసే దిశగా అడుగులు.

**అధికారుల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ..** విధుల్లో నిర్లక్ష్యంపై కఠిన వైఖరి...ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ.. అభివృద్ధి పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ కార్యాచరణలో ఈ అంశాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి 26న బాధ్యతలు స్వీకరించిన ఆయనకు అక్టోబర్ 22 నాటికి 238 రోజులు పూర్తయ్యాయి. ఈ వ్యవధిలో వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, జిల్లాలోని కీలక అంశాలపై దృష్టి సారించడంతో పాటు సమాచార హక్కు చట్టం అమలులో రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు

**క్షేత్రస్థాయిలోనే....**

కార్యాలయ సమీక్షలకే పరిమితం కాకుండా ప్రభుత్వ వైద్యశాలలు, పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలిస్తున్నారు. సిబ్బంది విధి నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై దృష్టి సారిస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకునే వైఖరితో ప్రభుత్వ శాఖల్లో బాధ్యతాయుత పనితీరుకు ప్రాధాన్యమిస్తున్నారు

**వైద్య, విద్యా సేవలపై నిఘా.....**

ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాసంస్థలు సామాన్య ప్రజలకు కీలకమైన సేవాకేంద్రాలు. వీటిలో సేవల నాణ్యత, సిబ్బంది బాధ్యతాయుత పనితీరు మెరుగుపడాలన్న దిశగా కలెక్టర్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులు వాటిపై స్పందించేలా చూడటం పాలనలో కీలకమైన అంశంగా నిలుస్తోంది

**భూసర్వే.. సమస్యల పరిష్కారానికి ముందడుగు....**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో భూసర్వే కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నారు. భూములకు సంబంధించిన వివాదాలు, రెవెన్యూ వ్యవహారాలు ప్రజలకు ఇబ్బందులు కలిగించే అంశాలు కావడంతో వాటి పరిష్కారంలో సంబంధిత శాఖల సమన్వయానికి ప్రాధాన్యమిస్తున్నారు. రెవెన్యూ, అటవీ భూములకు సంబంధించిన సమస్యలపై దృష్టి సారిస్తూ పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నారు



**ప్రజావాణికి వచ్చే అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ.....**

ప్రజావాణి కార్యక్రమం ద్వారా వివిధ మండలాల ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తున్నారు. అర్జీలను పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వర పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవడంపై కలెక్టర్ దృష్టి సారిస్తున్నారు. ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాకుండా, పరిష్కారానికి శాఖల వారీగా చర్యలు చేపట్టడం ప్రజాకేంద్రితపాలనలో కీలకం

**అర్జీల దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యం....**

సమాచార హక్కు చట్టం ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకతకు ముఖ్యమైన సాధనం. జిల్లాలోని వివిధ కార్యాలయాల్లో ఆర్టీఐకి సంబంధించిన దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారిస్తున్నారు. చట్ట నిబంధనల ప్రకారం ప్రజలకు అవసరమైన సమాచారం అందుబాటులో ఉండేలా చూడటం, ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనాన్ని పెంపొందించడం ఈ ప్రక్రియలో కీలక అంశాలు

**రామాలయ పునరుద్ధరణ పనులపై నిరంతర పర్యవేక్షణ...**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునరుద్ధరణ పనులు జిల్లాకు అత్యంత ప్రాధాన్యమైన అంశం. రాబోయే గోదావరి పుష్కరాల నాటికి పనులు పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ప్రాధాన్యమైన ఈ ఆధ్యాత్మిక క్షేత్రంలో పునరుద్ధరణ పనులు నిర్ణీత గడువులో పూర్తికావాలన్న లక్ష్యంతో జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది

**గోదావరి వరదల వేళ అప్రమత్తత.....**

గోదావరి వరదలు భద్రాద్రి ప్రాంతంలో ప్రజల భద్రతకు సవాలుగా మారే అవకాశం ఉంటుంది. ముంపు ప్రాంతాల ప్రజలు సురక్షితంగా ఉండేలా అధికారులను అప్రమత్తం చేయడం, అవసరమైన చర్యలకు ప్రాధాన్యమివ్వడం విపత్తుల నిర్వహణలో కీలకం. వరదల సమయంలో శాఖల మధ్య సమన్వయం, ప్రజల ప్రాణభద్రతకు సంబంధించిన చర్యలు సమర్థంగా అమలయ్యేలా చూడటంపై జిల్లా యంత్రాంగం దృష్టి సారిస్తోంది

**పారదర్శక పాలనకు రాష్ట్రస్థాయి అవార్డు....**

సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ అంకిత్ రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. అక్టోబర్ 9న హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన సమాచార హక్కు వారోత్సవాలు-2026 కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా పురస్కారాన్ని స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడం, పౌరులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా సాగింది. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు లభించిన అవార్డు ప్రాధాన్యం సంతరించుకుంది.

**శాఖల మధ్య సమన్వయమే కీలకం....**

జిల్లా పరిపాలనలో రెవెన్యూ, వైద్య, విద్య, అటవీ, దేవాదాయ తదితర శాఖల పాత్ర కీలకం. ప్రజా సమస్యల పరిష్కారం నుంచి అభివృద్ధి పనుల పురోగతి వరకు వివిధ విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది. అధికారుల పనితీరును పర్యవేక్షించడం, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టేలా చూడటం కలెక్టర్ బాధ్యతల్లో ముఖ్యమైన భాగం

**238 రోజుల ప్రయాణం.. ముందున్న లక్ష్యాలు...**

ఫిబ్రవరి 26 నుంచి అక్టోబర్ 22 వరకు పూర్తయిన 238 రోజులు కలెక్టర్ అంకిత్ పాలనా ప్రయాణంలో తొలి దశగా చెప్పవచ్చు. ఈ కాలంలో క్షేత్రస్థాయి తనిఖీలు, ప్రజావాణి అర్జీల పరిష్కారం, భూసర్వే, ఆర్టీఐ దరఖాస్తుల నిర్వహణ, రామాలయ పునరుద్ధరణ, వరదల సమయంలో ప్రజల భద్రత వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. అయితే అభివృద్ధి ఫలితాలను మరింత స్పష్టంగా చాటిచెప్పేది పూర్తయిన పనులు, పరిష్కారమైన ప్రజా సమస్యలు, మెరుగుపడిన ప్రభుత్వ సేవలు, ప్రజలకు అందిన ప్రయోజనాలే. ఈ అంశాలకు సంబంధించిన గణాంకాలు అందుబాటులోకి వస్తే జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ పాత్రను మరింత సమగ్రంగా అంచనా వేయవచ్చు

**ప్రజల విశ్వాసమే అసలైన గుర్తింపు....**

అవార్డు ఒక గుర్తింపు.. తనిఖీలు ఒక పర్యవేక్షణ.. ఆదేశాలు ఒక కార్యాచరణ. కానీ వీటి అంతిమ లక్ష్యం ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంపొందించడం. కలెక్టర్ అంకిత్ నేతృత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం ఈ లక్ష్యాల దిశగా సాగించే కార్యాచరణే రానున్న రోజుల్లో పాలనా పనితీరుకు కొలమానంగా నిలవనుంది. కలెక్టర్ పనితీరుపై జిల్లా ప్రజలందరూ హర్షతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా అభివృద్ధి కోసం స్పష్టమైన లక్ష్యాలతో పనిచేయాలి

**ఖమ్మం, అక్టోబర్ 22 (మనం బ్యూరో) :** జిల్లా అభివృద్ధి కోసం అన్ని శాఖలు స్పష్టమైన లక్ష్యాలతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి సంబంధిత శాఖల అధికారులు ఇప్పటికే రూపొం దించిన జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై సమీక్షించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ ప్రణాళికలను వివరించగా, వాటిని పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రతి శాఖ స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలని తెలిపారు. స్వల్పకాలిక లక్ష్యాలను ఆరు నెలల్లోగా వంద శాతం సాధించేలా, మధ్యకాలిక లక్ష్యాలను ఆరు నుంచి పన్నెండు నెలల్లో, దీర్ఘకాలిక లక్ష్యాలను పన్నెండు నుంచి ఇరవై నాలుగు నెలల్లో సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి నెలా లక్ష్యాల సాధనలో పురోగతిని సమీక్షించాలని, నిర్దేశిత నమూనాలో పూర్తి వివరాలతో ప్రణాళికలను సవరించి తిరిగి సమర్పించాలని ఆదేశించారు. అత్యంత ముఖ్యమైన పనులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల ప్రణాళికలకు ప్రాథమిక కార్యాచరణ నమూనా సిద్ధమైన తర్వాత ప్రతి రంగానికి అవసరమైన కన్సల్టెన్సీ సేవలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

**వైద్య సేవలు మెరుగుపడాలి..**

జిల్లాలో శిశు మరణాల రేటు, మాతృ మరణాల రేటు తగ్గించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. గర్భిణుల నమోదు వంద శాతం పూర్తి చేయడంతో పాటు ప్రసవాల వివరాలు, గర్భిణుల ఆరోగ్య పరిస్థితి, టీకాల కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య సేవల మెరుగుదలకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇప్పటికే అమలులో ఉన్న విధానాలను క్షేత్రస్థాయిలో ఎలా పర్యవేక్షిస్తున్నారో నిర్దేశిత నమూనాలో వివరాలు సమర్పించాలని తెలిపారు. సిజేరియన్ ప్రసవాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, పీసీపీఎన్డీటీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని సూచించారు. పిల్లల్లో తీవ్రమైన పోషకాహార లోపం, మధ్యస్థ పోషకాహార లోపం తగ్గించే దుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలి పారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాలు, మారుమూల గ్రామాల్లో పిల్లల్లో పోషకాహార లోపానికి గల కారణాలను గుర్తించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య శాఖకు సంబంధించిన ప్రతి అంశంపై లక్ష్యాలు, అమలు విధానం, పర్యవేక్షణ వివరాలను నిర్దేశితనమూనాలో సమర్పించాలని ఆదేశించారు.

**పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి:**

ప్రతి పాఠశాల ప్రస్తుత రేటింగును పరిగణనలోకి తీసుకొని విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను మెరుగుపరచాలని తెలిపారు. పాఠశాలల వారీగా సాధించాల్సిన లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించి, వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

**యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి పెంచాలి:**

యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు, స్కిల్ యూనివర్సిటీ, వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పరిశ్రమలు, మార్కెట్లో ప్రస్తుతం ఉన్న నైపుణ్యాల డిమాండ్కు అనుగుణంగా శిక్షణ కోర్సులు రూపొందించాలని సూచించారు. నైపుణ్య శిక్షణ కార్యక్రమాల్లో ఎక్కువ మంది యువత పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని, శిక్షణ పొందుతున్న యువత వివరాలు, శిక్షణ పురోగతి, సాధించిన ఫలితాలపై ప్రత్యేక రికార్డు నిర్వహించాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ యువతకు ఉ పాధి అవకాశాలు పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**వసతి విద్యాసంస్థల్లో త్రాగునీటి పరిస్థితిపై వారంలో నివేదిక ఇవ్వాలి**

జిల్లాలోని అన్ని వసతి విద్యాసంస్థల్లో త్రాగునీటి సదుపాయాల పరిస్థితిని వచ్చే వారం రోజుల్లోగా సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు నమ్మదగ్గ అందుబాటులో ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**పరిశ్రమలు, మిర్చి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులు, ఉత్పత్తులు, పారిశ్రామిక అవకాశాలను పరిగణనలోకి తీసుకొని పరిశ్రమల అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. పెద్ద, మెగా పరిశ్రమల స్థాపనకు అవకాశాలను గుర్తించడంతో పాటు చిన్న, మధ్య తరహా పరిశ్రమల పరిధిలో వ్యవసాయ ఆధారిత ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో మిర్చి ఉత్పత్తి అధికంగా ఉన్నప్పటికీ, దానికి అనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లు తక్కువగా ఉన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మిర్చి ప్రాసెసింగ్తో పాటు ఇతర వ్యవసాయ ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రతిపాదిత ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా ఎంత మందికి ఉపాధి లభిస్తుంది, ఎంత ఆర్థిక విలువ సృష్టించవచ్చు అనే వివరాలతో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు సమర్పించాలని ఆదేశించారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో ఆన్లైన్ సేవలు పెంచాలి**

ప్రభుత్వ కార్యాలయాల్లో హాజరు సహా సంబంధిత పరిపాలనా ప్రక్రియలను ఆన్లైన్లో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వివిధ శాఖల పనితీరు, లక్ష్యాల సాధన, సేవల పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు డ్యాష్బోర్డ్ అభివృద్ధి చేయాలని తెలిపారు. దీనికి అవసరమైన సమాచారాన్ని ముందుగానే గుర్తించి, సంబంధిత శాఖల నుంచి వివరాల సేకరణకు తగిన విధానం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**పట్టణాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి**

పట్టణ ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాల పనితీరు మెరుగుపరచడంతో పాటు త్రాగునీటి సరఫరా, ఫుట్పాత్లు, పారిశుధ్య సదుపాయాలను మెరుగుపరచాలని కలెక్టర్ తెలిపారు. పట్టణాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమగ్ర పట్టణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జనాభా పెరుగుదల, పట్టణాలు, నగరాల విస్తరణ, కొత్త కాలనీల ఏర్పాటు, భవన నిర్మాణాల అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేపట్టాలని ఆదేశించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందించాలి**

ప్రతి ప్రభుత్వ కార్యాలయం నుంచి ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. వివిధ సేవల కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తగ్గించి, సేవలను వేగంగా అందించేందుకు కార్యాచరణ రూ పొందించాలని తెలిపారు. ప్రతి సేవకు సంబంధించి తీసుకునే సమయం, సేవల పంపిణీలో మెరుగుదల వంటి అంశాలపై స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించు కోవాలని సూచించారు. అన్ని శాఖలు తమ ప్రణాళి కలను సూచనలకు అనుగుణంగా సవరించి, నిర్దేశిత నమూనాలో తిరిగి సమర్పించాలని ఆదేశించారు. ప్రతి నెలా లక్ష్యాల సాధనను సమీక్షిస్తూ, జిల్లా అభివృద్ధి ప్రణాళికలను ఫలితాల ఆధారంగా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సిపిఓ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మనం



# ఖమ్మం

ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాధపాలెం

## పేదల పక్షాన పోరాడిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న

- కలెక్టర్ దివాకర టిఎస్
- ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



**ఖమ్మం, అక్టోబర్ 22(మనం న్యూస్) :** పేద ప్రజల పక్షాన నిలిచి, అణగారిన వర్గాల కోసం పోరాడిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం పండుగ సాయన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ ప్రజలను దోపిడీ చేస్తున్న భూస్వాములకు, దొరలకు వ్యతిరేకంగా పండుగ సాయన్న పోరాటం చేశారని తెలిపారు. పండుగ సాయన్న కేవలం సంపన్నుల నుంచి ఆస్తులను తీసుకొని పేదలకు పంచి పెట్టడానికే పరిమితం కాకుండా, ఆనాటి పాలనలోని అధికార వ్యవస్థను ప్రశ్నించి, అధికారులను ఎదిరించారని తెలిపారు. తనదైన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రయత్నించారని వివరించారు. ప్రజల కోసం పోరాడిన పండుగ సాయన్న జీవితం, ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, అధికారులు, కుల సంఘ నాయకులు ములకలపల్లి సంగమేశ్వర రావు, పిట్టల వెంకట నరసయ్య, రావుల హనుమంతరావు, అనంత రాములు, బైరు హరినాధ బాబు, లింగబోయిన లక్ష్మణ్, పిట్టల నాగేశ్వరరావు ముదిరాజ్, గోల్కొండ అంజయ్య, కొప్పెర జానకి రామయ్య, పొన్నెబోయిన స్వామి, సుంకర శ్రీనివాసరావు, నార్ల శేషయ్య, మామిడి వెంకటేశ్వర్లు, మేడారం వెంకటేశ్వర్లు, కొప్పెర ఉపేందర్, పొడగంటి రాంబాబు, మేకల సుగుణరావు, భద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు వద్దిరాజు దసరా శుభాకాంక్షలు



**ఖమ్మం, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావును కలిసి దసరా పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో గురువారం మధ్యాహ్నం కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి దసరా శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బొగ్గు గని కార్మిక సంఘం ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, నాయకులు వీరభద్రం, ఊకంటి ప్రభాకర్ రావు, జీ.కే.సంపత్ కుమార్, నాగెల్లి వెంకటేశ్వర్లు, గడప రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

- నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి
- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పాదిల సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి యలమందల జగదీష్

**ఖమ్మం, అక్టోబర్ 22(మనం న్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గవర్నర్ కోటాలో డాక్టర్ లోకేష్ యాదవ్ ఇవ్వాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పొదిల సతీష్ యాదవ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనూ , ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం నాయకుడు నుండి రాష్ట్ర అధికార ప్రతినిధి గా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడిన లోకేష్ యాదవ్, నాయి బ్రాహ్మణ బిడ్డ జంపాల రాజేష్ లకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోతే తమ గోడు ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, రాజ్యసభ, మంత్రి పదవి కూడా ఒక్క బీసీకి కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల జనాభా శాతం ఎక్కువగా ఉన్నా చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం కరువైందని పేర్కొన్నారు. ఓట్లు మావి సీట్లు మీవా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీసీలకు న్యాయం చేయాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా బీసీల ఉద్యమానికి శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలలో నాయి బ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల వీరబాబు, పగడాల హనుమంతరావు, రాగం కోటి, నాగరాజు, వినయ్, వంశి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## జూనియర్ బాలికల జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం, అక్టోబర్ 22(మనం న్యూస్) :** నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 31 నుంచి నవంబర్ 2వ తేదీ వరకు నిర్వహించనున్న 48వ జూనియర్ బాలికల జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్-2026 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా పోస్టర్ ను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు భీమనాదుల అశోక్ రెడ్డి, సెక్రటరీ వరికూటి మోహన్, కోశాధికారి కోపిల తంబి, చీఫ్ ప్యాట్రన్ వేముల ఆది, నాయకులు లింగాల రవికుమార్, కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు కొప్పుల అశోక్, నాయకులు యువ గోపి, సంఘం ప్రతినిధులు, క్రీడా నిర్వాహకులు,క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుంకర వాసును పరామర్శించిన మున్నూరు కాపు సంఘం నాయకులు



**ఖమ్మం, అక్టోబర్ 22(మనం న్యూస్) :** సత్తుపల్లి మున్నూరు కాపు సీనియర్ నాయకులు సుంకర శ్రీనివాసరావు ( వాసు ) ను మున్నూరు కాపు ట్రస్టు బోర్డు అధ్యక్ష, కార్యదర్శులు కనకం జనార్దనరావు, కనిశెట్టి నర్సయ్య మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, రాష్ట్ర కార్యదర్శి గోవింద్ శ్రీనివాస్ రావు, సత్తుపల్లి మున్నూరు కాపు నాయకులు నల్లాకుల సూరి బాబు బత్తుల పవన్ కుమార్, చంటి నాయుడు గురువారం పరామర్శించారు. ఈ మధ్య కాలంలో కాలు ఫ్రాక్చర్ అయ్యి విశ్రాంతి తీసుకుంటున్న సుంకర వాసును సత్తుపల్లి లోని వారి ఇంటి వద్ద కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజావాణి

### వినతులు స్వీకరించిన నూతి సత్యనారాయణ



**ఖమ్మం, అక్టోబర్ 22(మనం న్యూస్) :** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ప్రజావాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా లోని ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తామని ఫిర్యాదీ దారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాల ఆరోపణలు అర్థరహితం

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం , అక్టోబర్ 22(మనం న్యూస్) :** ఇందిరమ్మ ఇళ్లపై ప్రతిపక్షాలు రోడ్లు ఎక్కటం విడ్డూరంగా ఉన్నదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఎద్దేవా చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మంత్రివర్గ సహచరులతో కలిసి నిష్పక్షపాతంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రైతు రుణ మాఫీ, ఉచిత ఆర్ టి సి బస్, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వటంలో రాజకీయానికి తావులేకుండా నిష్పక్షపాతంగా ప్రభుత్వ అధికారులు విచారణ జరిపి అర్హులైన పేదలకు ఇళ్ల కేటాయింపు చేశారని అన్నారు. రాబోవు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన పేద వారిని గుర్తించి మంజూరు చేస్తారని, ఎక్కడైనా పొరబాట్లు జరిగితే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్న ప్రభుత్వానికి సహకరించాలని ప్రతిపక్షాలకు పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

మనం



## పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

# పట్టభద్రుల ఓటు నమోదుకు బ్రదర్ షఫీ పిలుపు

## ముదిగొండలో పట్టభద్రులతో సమావేశం

**ముదిగొండ, అక్టోబర్ 22 (మనం న్యూస్):** త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న బ్రదర్ షఫీ గురువారం ముదిగొండ గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఆన్‌లైన్‌లో ఓటు నమోదు ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బ్రదర్ షఫీ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రస్తుత సమాజంలో విద్యావంతులకు, నిరుద్యోగులకు తగిన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం



చేశారు. పట్టభద్రుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, విద్యావంతుల హక్కుల సాధన కోసం తనవంతు కృషి చేయాలనే సంకల్పంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యానని పేర్కొన్నారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఓటు నమోదు విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులందరూ తనకు మద్దతుగా నిలిచి ఆశీర్వదించాలని, తనను గెలిపించి ప్రజాసేవకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ముదిగొండ గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ పెద్దలు, యువజన నాయకులు షేక్ ఖాజా, బట్టు రాజు, షేక్ మైబూ, షేక్ జాన్ పాషా, సామినేని వెంకటేశ్వర్లు, షేక్ యాకుబ్ పాషా, అల్లిక శ్రీకాంత్, షేక్ అబ్బాస్, షేక్ హాజీ, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత షేక్ కరీం పార్థివదేహానికి పలువురు నేతల నివాళులు

### మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు





**తిరుమలాయపాలెం, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం లోని గోల్ తండా గ్రామ పంచాయతీ పరిధి శివారు జింకలగూడెంకు గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు షేక్ దావూద్ డాన్ తండ్రిగారైన కాంగ్రెస్ నాయకుడు షేక్ కరీం (67) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న పలువురు రాజకీయ, గ్రామస్థాయి నాయకులు జింకలగూడెంలో ఆయన పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుంటి పుల్లయ్య, గ్రామ సర్పంచ్ భానోత్ సుజాత, అనిల్ కుమార్, ఉపసర్పంచ్ షేక్ చందు, జీ.వీ.టీ మేనేజర్ విజయ్ కుమార్ . ఎస్‌బీఐ మేనేజర్ షేక్ ఇబ్రహీం, షేక్ మదర్, డీలర్ పోట్ల బిక్షమయ్య తదితరులు షేక్ కరీం పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు షేక్ కరీం మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఆయన మృతి గ్రామంలో విషాదాన్ని నింపిందని పేర్కొన్నారు. షేక్ కరీం మృతి పట్ల పలువురు నాయకులు, గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

# కుసుమంచి రైతు వేదికలో 'ఖేత్ బచావో అభియాన్' అవగాహన కార్యక్రమం



**కూసుమంచి, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ) :** కూసుమంచి రైతు వేదికలో 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి రైతులకు పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల మార్పిడి ప్రాధాన్యత, భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వినియోగం మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. యాసంగి పంట కాలంలో వరి, మొక్కజొన్న పంటల సాగును తగ్గించి, తక్కువ కాలపరిమితి కలిగిన పప్పుధాన్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. తద్వారా పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగిం చుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి అరుణ , వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.


# కుసుమంచి రైతు వేదికలో 'ఖేత్ బచావో అభియాన్' అవగాహన కార్యక్రమం

**కూసుమంచి, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** కూసుమంచి రైతు వేదికలో 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి రైతులకు పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల మార్పిడి ప్రాధాన్యత, భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వినియోగం మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. యాసంగి పంట కాలంలో వరి, మొక్కజొన్న పంటల సాగును తగ్గించి, తక్కువ కాలపరిమితి కలిగిన పప్పుధాన్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. తద్వారా పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి అరుణ , వ్యవసాయ విస్తరణ అధికారులు , రైతులు పాల్గొన్నారు.


# యాసంగిలో ఆరుతడి పంటలే లాభయత్నం : ఏవో నాగేశ్వరరావు

**ముదిగొండ, అక్టోబరు 22(మనం న్యూస్) :** ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున యాసంగిలో వరి, మొక్కజొన్నకు బదులుగా పెసర, కుసుమ వంటి ఆరుతడి పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి వి. నాగేశ్వరరావు రైతులకు సూచించారు. గురువారం ముదిగొండ, మాదాపురం, పమ్మి రైతు వేదికల్లో నిర్వహించిన రైతు నేస్తం ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో భాగంగా సాగు భూమి సంరక్షణపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షలు చేయించుకొని, నేల స్వభావానికి అనుగుణంగా పంటలు సాగు చేయాలని సూచించారు. మండలంలో పెసర, కుసుమ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరావు, డైరెక్టర్లు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ఏఈవోలు, మార్కెటింగ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# కనకం మైసయ్య కుటుంబాన్ని పరామర్శించిన కందాళ..

**కూసుమంచి, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** కూసుమంచి మండలం, కూసుమంచి గ్రామంలో కనకం మైసయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకుని గురువారం నాడు వారి స్వగ్రాహం నందు మైసయ్య చిత్రపటాన్ని పూలమాలేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని భరోసా కల్పించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎస్సై పోగుల సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేత లంజపల్లి శ్రీనివాస్

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల నూతన సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై)గా బాధ్యతలు స్వీకరించిన పోగుల సురేష్‌ను కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సురేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లంజపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. నూతన ఎస్సై పోగుల సురేష్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సామాన్య ప్రజలు, నిరుపేదలు, బాధితులు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకెళ్లేలా పోలీస్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు.



**శాంతిభద్రతల పరిరక్షణకు కాంగ్రెస్ శ్రేణుల సహకారం**

తిరుమలాయపాలెం మండలంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు, శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ శాఖకు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తరపున ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని లంజపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రజల రక్షణ, సామాజిక శాంతి, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ వంటి అంశాల్లో పోలీసులకు సహకరించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. ప్రజలకు భద్రత కల్పిస్తూ, చట్టపరిరక్షణకు అంకిత భావంతో పనిచేసే పోలీస్ అధికారులను గౌరవించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. నూతన ఎస్సై పోగుల సురేష్ ఆధ్వర్యంలో మండలంలో శాంతిభద్రతలు సజావుగా కొనసాగాలని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేలా పోలీస్‌శాఖ తన సేవలను కొనసాగించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# మాదిగ విద్యార్థి సమైక్య పూర్తిస్థాయి గ్రామ కమిటీల నిర్మాణానికి సిద్ధం కండి

### వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మాజీ జాతీయ నాయకులు

**నేలకొండపల్లి, అక్టోబర్ 22(మనం న్యూస్) :** మాదిగ విద్యార్థి సమైక్య ఎంఎస్ఎఫ్ పూర్తిస్థాయిలో గ్రామ కమిటీల నిర్మాణానికి సిద్ధం కావాల్సిందిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మాజీ జాతీయ నాయకులు వంగూరు ఆనందరావు మాదిగ పిలుపునిచ్చినారు. నేలకొండపల్లి మండల పరిధిలోని నేడు గువ్వల గూడెం గ్రామంలో మాదిగ విద్యార్థి సమైక్య గ్రామ కమిటీ నిర్మాణం గ్రామ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కోలికపొంగు ఉమేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన గ్రామ సమావేశంలో ఆనందరావు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. మాదిగ పల్లెలో గ్రామ కమిటీల పూర్తిస్థాయి నిర్మాణానికి మాదిగ విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ గ్రామ కమిటీల నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరించి ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చినారు. నేడు సమాజంలో మాదిగలు మాదిగ ఉపకులాల ప్రజలు పద్మశ్రీ అవార్డు గ్రహీత మహాజననేత సామాజిక ఉద్యమాల రథసారథి మందకృష్ణ మాదగ నాయకత్వంలో అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు సాధించి పెట్టడం జరిగిందని అదేవిధంగా ఈ రోజున మాదిగ విద్యార్థి సమాఖ్య బలోపేతానికి మాదిగ పల్లెలో మాదిగ విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని అదేవిధంగా ఈ మాదిగ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో భవిష్యత్తులో అనేక సామాజిక ఉద్యమాలకు సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థిని విద్యార్థులకు వారి సమస్యల సాధన పట్ల ఒక మహత్తర శక్తిగా నిరంతర పోరాటాలకు సిద్ధం కాటానికి మాదిగ విద్యార్థి సమైక్య ఒక దిక్సూచిగా ముందుకు వస్తుందని ఆనందరావు మాదిగ ఈ సందర్భంగా తెలియజేసినారు. నేడు సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థినీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యల దారంతో వార భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నాయని వారి ఆటలు ఇకముందు సాగవు అని ఆనందరావు మాదిగ సందర్భంగా తెలియజేసినారు. నేడు విద్యార్థులకు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయని విద్యార్థుల కనీస అవసరాలు తీర్చలేని స్థితిలో ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసినారు. నేటికీ విద్యార్థిని విద్యార్థులకు కనీసం పక్కా బిల్డింగ్ లేక అద్దె భవనాల్లో అనేక అగచాట్లు పడుతున్నారని ఆనందరావు మాదిగ ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ సదస్సులో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి మాజీ జిల్లా కార్యదర్శి పొట్ట పెంజర బాలస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తోళ్ల వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ మాజీ జిల్లా నాయకులు వడ్లమూడి వెంకటేశ్వరరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఉపాధ్యక్షులు సూరెపల్లి సుందర్ పాల్ మాదిగ, గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ అధికార ప్రతినిధి మాగి బాబురావు మాదిగ, గ్రామ ఎమ్మార్పీఎసు కమిటీ ఉపాధ్యక్షులు వంగూరి వెంకటేష్ మాదిగలు పాల్గొన్నారు. అనంతరం గ్రామ మాదిగ విద్యార్థి సమైక్య కమిటీ నిర్మాణం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా గ్రామ మాదిగ విద్యార్థి సమాఖ్య గ్రామ కమిటీ అధ్యక్షులుగా దాసరి రోహిత్ మాదిగ, ఉపాధ్యక్షులుగా వంగూరి చరణ్ మాదిగ, కార్యదర్శిగా దాసరి సన్నీ మాదిగ, కమిటీ సభ్యులుగా వంగూరి పల్లవి మాదిగ, కే అమూల్య మాదిగ, కే సమీనా మాదిగ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.





# ఇందిరమ్మ వివక్షపై భగ్గుమన్న విపక్షం

(మొదటిపేజీ తరువాయి)

పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారుల ఎంపికకు సంబంధించి ఇందిరమ్మ గ్రామ కమిటీలను తక్షణం రద్దు చేయాలని లాటరీ పద్ధతిలో లబ్దిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్, సిపిఐ (ఎంఎల్) మాస్లైన్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తదితర పార్టీల నేతృత్వంలో ఖమ్మం ధర్నాచౌక్లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వివిధ పక్షాల నాయకులు మాట్లాడుతూ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు దక్కడం లేదని ఎల్1, ఎల్2, ఎల్క తో పాటు ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అధికార పార్టీ కార్యకర్తలకు ఇండ్లు కట్టబెడుతున్నారన్నారు. రాష్ట్ర మంత్రులు ఇందిరమ్మ ఇండ్లలో ఎటువంటి వివక్ష లేదని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెబుతున్న మాటలకు గ్రామాల్లో జరుగుతున్న పరిణామాలకు పొంతన లేదన్నారు. ఆచరణలో తద్విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అధికార యంత్రాంగం సైతం అధికార పార్టీకి దాసోహం అంటూ క్యాంపు కార్యాలయాల్లో లబ్దిదారులను ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి ఖర్చు చేస్తున్న సొమ్ము కాంగ్రెస్ పార్టీదో, మంత్రులదో కాదని అది ప్రజా ధనమని ప్రజా ధనంపై అందరికీ హక్కు ఉంటుందని వారు స్పష్టం చేశారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 73, 74 రాజ్యాంగ సవరణ చేశారని దానిని కూడా కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కి సర్పంచులకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో కనీస ప్రమేయం లేకుండా చేస్తుందని నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ వారే పన్ను కడుతున్నారా ఇతరులు పన్ను కట్టడం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కండువ కప్పుకుంటేనే ఇండ్లు ఇస్తామన్నది సమాంజసం కాదని పద్దతి మార్చుకోకపోతే పతనం తప్పదని హెచ్చరించారు. పేదలందరికీ ఇండ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం రాజకీయ వివక్షకు తావిచ్చి కాంగ్రెస్సేతర రాజకీయ పక్షాలలో ఉన్న వారికి ఇండ్లు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని బోనకల్లు, కల్లూరు మండలం మర్లపాడులో ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు నిదర్శనమన్నారు. గతంలో పేదలను గుర్తించి లాటరీ పద్ధతిలో లబ్దిదారులను ఎంపిక చేసే వారని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం తీరు మార్చుకుని తక్షణం ఇందిరమ్మ గ్రామ కమిటీలను రద్దు చేసి అర్హులను గుర్తించి లాటరీ పద్ధతిలో లబ్దిదారులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ గేటు వద్ద దాదాపు గంట సేపు బైఠాయించారు. జిల్లా నలుమూలల నుంచి వామపక్షాలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. అనంతరం డిమాండ్తో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్కు అందజేయడంతో పాటు జిల్లాలో నెలకొన్న పరిస్థితిని అర్హులకు జరుగుతున్న అన్యాయాన్ని కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎంఎల్సి తాతా మధు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్ఎలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్రెడ్డి, బానోత్ చంద్రావతి, జెడ్పి మాజీ ఛైర్మన్ లింగాల కమల్రాజు, సిపిఐ(ఎంఎల్)మాస్లైన్ జిల్లా కార్యదర్శి సివై పుల్లయ్య, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, సిపిఐ(ఎంఎల్)చంద్ర సురేందర్, వివిధ పార్టీల నాయకులు మహ్మద్ మౌలానా, బెల్లం వేణుగోపాల్, బండి రమేష్, మాదినేని జితేందర్ రెడ్డి, యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, ఆవుల అశోక్, జి. రామయ్య, శిరోవ –లక్ష్మి నారాయణ, యర్రా శ్రీనివాసరావు, పగడాల నాగరాజు, బొమ్మెర రామ్మూర్తి, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం

## సీపీఎం నేత కొమ్ము శ్రీనును పరామర్శించిన

### మాస్లైన్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు

### త్వరగా కోలుకొని ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్ష

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందిన సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు, తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము శ్రీనును సీపీఐ (ఎంఎల్) మాస్లైన్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు పరామర్శించారు.



ప్రస్తుతం చికిత్స అనంతరం తిరుమలాయపాలెంలోని తన స్వగ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న కొమ్ము శ్రీనును గురువారం వారు కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తిమ్మిడి హనుమంతరావుతో పాటు మాస్లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు శ్రీనును పరామర్శించి, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదం జరిగిన తీరును, ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఎలాంటి ఆందోళన చెందకుండా తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే కొమ్ము శ్రీను త్వరగా కోలుకొని తిరిగి ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. సందర్భంగా పరస్పర ఆత్మీయతను చాటుకుంటూ ఆయనకు మనోధైర్యాన్ని కల్పించారు.

## 29వ వార్డులో సీసీ రోడ్ల పనులు ప్రారంభం

### మంత్రి పొంగులేటి సహకారంతో అభివృద్ధి పనులు

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 22(మనం న్యూస్) :** ఏదులాపురం రూరల్ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు వరంగల్ క్రాస్ రోడ్డులో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వార్డు కౌన్సిలర్ వెంపటి




ఉమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులను మున్సిపల్ చైర్పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. రహదారుల అభివృద్ధికి సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్రెడ్డికి కౌన్సిలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో స్థానికులకు రాకపోకల ఇబ్బందులు తగ్గి, మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సోము వెంకటేశ్వరరెడ్డి, బానోత్ ప్రసాద్, వెంపటి సురేష్, వెంపటి రవి, గణపారపు వీరన్న, రామిశెట్టి రమేష్, మిర్యాల నరుణ్ తేజ్, రెబ్బగొండ్ల గోపి, సురేష్ రెడ్డి, బొడ్డు హర్షవర్ధన్, ఏపూరి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.ం

## ఎంఎన్ స్టీల్ వుడ్ డోర్స్ షోరూమ్ ప్రారంభం

**ఖమ్మం, అక్టోబర్ 22(మనం న్యూస్):** ఖమ్మం ఖానాపురం హవేలిలోని మొగిలి పాపిరెడ్డి పంక్షన్ హాల్ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎన్ స్టీల్ వుడ్ డోర్స్ షోరూమ్ను ప్రముఖ కవి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ యాకూబ్ గురువారం ప్రారంభించారు. ఈ



సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ అధునాతనమైన టెక్నాలజీతో స్టీల్, వుడ్ డోర్లు ఇక్కడ లభిస్తాయని తెలిపారు. షోరూమ్ నిర్వాహకులు షేక్ రఫీ కేరళ, షేక్ మహమ్మద్ పాషా, షేక్ అఫ్రిది మాట్లాడుతూ ఖమ్మంలో ఇది రెండో బ్రాంచ్ అని తెలిపారు. అందరికీ సరసమైన ధరలలో, అన్ని సైజులలో డోర్లు లభిస్తాయని తెలిపారు. కస్టమర్లు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని తమకు సహకరించాలని కోరారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

## పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

**– ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పిలుపు**



**వైరా, అక్టోబర్ 22 (మనం న్యూస్):** నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గురువారం వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలను క్లస్టర్లుగా విభజించి, ప్రతి మండలంలో అర్హులైన పట్టభద్రులను గుర్తించాలని సూచించారు. వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని ప్రకటించడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఆయన గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు నుంచి ఎన్నికల కార్యాచరణ వరకు ప్రతి అంశాన్ని ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టీపీసీసీ సభ్యులు వడ్డే నారాయణరావు, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ఐదు మండలాల అధ్యక్షులు తోటకూర రాంబాబు, సవాళ్ల నాగేశ్వరరావు, స్వర్ణ శిరీష నరేందర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**– ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు వినతిపత్రం**



**వైరా, అక్టోబర్ 22 (మనం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి సుమారు రూ.6 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు గుమ్మడిదల వెంకటనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ వినతిపత్రం అందజేశారు. వార్డులో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన నిధులు కేటాయించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, మున్సిపల్ ఏఈ మాన్య ను రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అంచనాలు (ఎస్టిమేట్లు) సిద్ధం చేయాలని ఆదేశించారు. నిధుల మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు.

## డాక్టర్ లోహితకు ఎం.ఎస్. పట్టా

**– వైరా వైద్య దంపతుల కుమార్తెకు పలువురి అభినందనలు**



**వైరా, అక్టోబర్ 22 (మనం న్యూస్):** వైద్య రంగంలో ఉన్నత విద్యను అభ్యసించి వైరాకు చెందిన డాక్టర్ కాపా లోహిత ఎం.ఎస్. (మాస్టర్ ఆఫ్ సర్జరీ) పట్టా సాధించారు. ప్రముఖ వైద్య దంపతులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ కాపా చంద్రకళ కుమార్తె అయిన లోహిత గురువారం చెన్నైలోని శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ విశ్వవిద్యాలయం నుంచి ప్రసూతి, స్త్రీల వ్యాధుల విభాగంలో ఈ పట్టా అందుకున్నారు. వైద్య రంగంలో మరో ఉన్నత అర్హతను సాధించిన డాక్టర్ లోహితను వైరా ప్రాంతానికి చెందిన వైద్యులు, ప్రముఖులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు అభినందించారు. ఈ సందర్భంగా వైరా మండల డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దారెల్లి కోటయ్య, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పెంట్యాల భాస్కరరావు, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి, డాక్టర్ సతీష్ కుమార్, తమ్మిశెట్టి ఉమామహేశ్వరరావు, డాక్టర్ దారెల్లి హరిత, డాక్టర్ లగడపాటి చరిత, డాక్టర్ శ్రీధర్ గౌడ్, లయన్ లగడపాటి ప్రభాకర రావు, ఉంద్రు శ్యాంబాబు, ఉంద్రు వరలక్ష్మి, చింతనిప్పు వెంకటయ్య, జాల పుల్లారావు, ఉయ్యూరు రామకృష్ణ, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, పెనుగొండ ఉపేందర్ రావు, కొల్లా రాంబాబు, చెరుకూరు శ్రీనివాసరావు, షేక్ పాషా, కొదుమూరు రవి, ఏపూరి రాజారావు, గద్దె నీరజ, గజ్జల కృష్ణమూర్తి, చింతోజు నాగేశ్వరరావు, వై. బుచ్చి రామారావు, మరికంటి రాంగోపాల్, కన్నాదారి హనుమాయమ్మ, కుతుంబాక ఇంద్రాణి తదితరులు డాక్టర్ లోహితకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## దివ్యాంగులకు వ్యాపార శిక్షణ



**వైరా, అక్టోబర్ 22 (మనం న్యూస్):** దివ్యాంగులు ఆర్థికంగా బలోపేతమై స్వయం ఉపాధి పొందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఎస్‌బీఐ ఆర్‌ఎస్‌ఈటీఐ డైరెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. వైరా మండలం గరికపాడు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఎన్‌ఆర్‌డీఎస్, ఎనేబుల్ ఇండియా సంస్థల ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిర్వహించిన పది రోజుల వ్యాపార నైపుణ్య శిక్షణ ముగింపు కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమానికి ఎన్‌ఆర్‌డీఎస్ డైరెక్టర్ గద్దం రాంబాబు అధ్యక్షత వహించారు. దివ్యాంగులను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న సంస్థలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల ఆర్థిక అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తమ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. పర్పుల్ డీఎవ్‌ప సొసైటీ ఇన్‌చార్జి పెనుగొండ ఉపేందర్ మాట్లాడుతూ.. దివ్యాంగులు సొంతంగా వ్యాపారాలు ప్రారంభించేందుకు తమ సంస్థ సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఆర్‌ఎస్‌ఈటీఐ ఫ్యాకల్టీ షేక్ వహీద్ పాషా, ఎన్‌ఆర్‌డీఎస్ ప్రతినిధి ప్రతాప్, ఎనేబుల్ కమిటీ ప్రతినిధులు, శిక్షణ పొందిన దివ్యాంగులు పాల్గొన్నారు.

## గిరిజన సమస్యల పరిష్కారమే లక్ష్యం..

**– 28న ‘తండాలో నిద్ర’ కార్యక్రమం**



**కొణిజర్ల,అక్టోబర్22(మనం న్యూస్):** గిరిజనుల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం కృషి చేయడమే లక్ష్యంగా ఈ నెల 28న ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలో నిర్వహించనున్న ‘గిరిజన గళం -- తండాలో నిద్ర’ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను సేవాలాల్ సేన నాయకులు ఆవిష్కరించారు. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య నరసింహా నాయక్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు తేజావత్ సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు లకావత్ దేవేందర్ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తండాల్లో పర్యటిస్తూ గిరిజనుల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వారి హక్కుల సాధనకు కృషి చేస్తామని తెలిపారు. గిరిజనుల కష్టసుఖాల్లో భాగస్వాములై, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే ‘తండాలో నిద్ర’ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోలెబంజర సర్పంచ్ పోగుల శ్రీను, వార్డు సభ్యులు, సేవాలాల్ సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల హక్కుల సాధనకు పోరాటం కొనసాగిస్తాం

**– సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యామాల గోపాలరావు**



**వైరా, అక్టోబర్ 22 (మనం న్యూస్):** దళితుల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధనే లక్ష్యంగా దళిత హక్కుల పోరాట సమితి నిరంతరం పోరాడుతుందని సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యామాల గోపాలరావు పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో సమితి 20వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. వైరాలోని మహమ్మద్ రజబ్ అలీ కార్యాలయంలో సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యామాల గోపాలరావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాతంగి శ్రీనివాసరావు, గారపాటి అశోక్, ఇనపనూరి తేలపుట్ల, రాంబాబు, ఇనుపనూరి శ్రీను, అప్పం సుధాకర్, కారుమంచి వేణు, మైఖేల్, ధారా వెంకటేశ్వర్లు, అమ్మడపూడి భూషణం, ఎక్కిరాల బాబురావు, రామకృష్ణ, జానీ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2027 ఎస్ఎస్‌సీ పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదల



**వైరా, అక్టోబర్ 22 (మనం న్యూస్):** మార్చి--2027లో నిర్వహించనున్న ఎస్ఎస్‌సీ (10వ తరగతి), ఓఎస్ఎస్‌సీ, ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష ఫీజులను నిర్ణీత గడువులోగా చెల్లించాలని మండల విద్యాశాఖాధికారి చావా శ్రీనివాసరావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం హైదరాబాద్ నుంచి ఆర్‌సీ నం.149/డీ-2/2026, తేదీ 22-10-2026 ద్వారా విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం పరీక్ష ఫీజుల చెల్లింపు తేదీలు, ఆలస్య రుసుముల వివరాలను వెల్లడించారు.

**ఫీజు చెల్లింపు గడువులు ఇవే..**

ఆలస్య రుసుము లేకుండా అక్టోబర్ 30 నుంచి నవంబర్ 16, 2026 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చు. రూ.50 ఆలస్య రుసుముతో నవంబర్ 18 నుంచి డిసెంబర్ 1 వరకు, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబర్ 3 నుంచి 14 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 16 నుంచి 28 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించారు. ప్రధానోపాధ్యాయులు సైట్ బ్రిడ్జ్ ద్వారా చెల్లించిన ఫీజుల వివరాలను పరిశీలించి, సంబంధిత చలానా తేదీలను కూడా నోటిఫికేషన్‌లో పేర్కొన్న గడువుల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు..

**పరీక్ష ఫీజుల వివరాలు**

అన్ని సబ్జెక్టులకు పరీక్ష ఫీజు రూ.125గా నిర్ణయించారు. మూడు సబ్జెక్టుల వరకు రూ.110, మూడు సబ్జెక్టుల కంటే ఎక్కువ ఉంటే రూ.125 చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ విద్యార్థులకు అదనంగా రూ.60 ఫీజు వర్తిస్తుంది. ఫీజుల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించుకోవాలని సూచించారు.

**విద్యార్థులకు సూచనలు**

ప్రధానోపాధ్యాయులు పరీక్ష ఫీజుల చెల్లింపు గడువులను విద్యార్థులకు తెలియజేయాలని, చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే ఫీజులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి సూచించారు.

# ముని్సపల్ 12వ వార్డ్ కౌని్సలర్ తండ్రిపై దాడి.. చికిత్స పొందుతూ మృతి

**– దాడికి పాల్పడిన పాస్టర్ యేసు రత్నం ,కుటుంబం పై పోలీస్ స్టేషన్లో హత్య కేసు నమోదు**

**– పాస్టర్ యేసురత్నం కుటుంబంపై స్థానికుల తీవ్ర ఆగ్రహం**



**మధిర, అక్టోబర్ 22 (మనం న్యూస్):** మధిర ముని్సపాలిటీ పరిధిలో దారుణ ఘటన చోటుచేసుకుంది 12వ వార్డు కౌని్సలర్ మోదుగు నాగలక్ష్మి బాబు తండ్రి పల్లకంటి దానేలు పై జరిగిన దాడి తీవ్ర కలకలం రేపింది. ప్రత్యర్థులు హత్య చేసేందుకు మూతి మీద గుండెలపై గట్టిగా దాడి చేయగా తీవ్రంగా గాయపడిన ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.మధిర ఎస్సీ కాలనీ 11వ వార్డులో నివాసముంటున్న కౌని్సలర్ తండ్రి పల్లికంటి దానేలు పై, మూడు రోజుల క్రితం అదే ప్రాంతానికి చెందిన పాస్టర్ యేసు రత్నం, ఆయన కుటుంబ సభ్యులు ఒక్కసారిగా మూతిపై, గుండెల మీద గట్టిగా దాడి చేశారు.ఈ దాడిలో తీవ్ర గాయాలపాలైన పలికిం టి దానేలు ను కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలిం చారు. పరిస్థితి విషమించడ ంతో చికిత్స పొందుతూ ఆయ న తుదిశ్వా స విడిచారు.ఒక పాస్టర్గా సమాజానికి దైవ వాక్యం, నీతి నియమా లు బో ధించాల్సిన వ్యక్తి కుటుంబంతో కలిసి ఇలా రక్తపాతానికి ఒడిగట్టడ ంపై కాలనీవాసు లు, స్థానికు లు తీవ్ర దిగ్భ్రాం తి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. దైవసేవ లో ఉండి ప్రజ లకు ఆదర్శం గా నిలవాల్సిన వారే ఇటువంటి హింసాత్మక చర్యల కు పాల్పడటం ఎంతవరకు న్యాయమని పలువురు క్రైస్తవ సంఘాల నాయకులు, స్థాని కులు ప్రశ్నిస్తున్నారు. మృతుడి భార్య పల్లికంటి కుమారి మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో యేసురత్నంతో పాటు ఆయ న కుటుంబానికి చెంది న మొత్తం ఆరుగురి పై ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు అనంతరం ఆరుగురు పై హత్య కేసు నమోదు చేశారు.

# కలెక్టరేట్ ధర్నాలో బిఆర్ఎస్, సీపీఎం, సీపీఐ నేతలు



**ఎర్రుపాలెం, అక్టోబర్ 22 (మనం న్యూస్):** ఖమ్మంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సిపిఎం సిపిఐ మిత్రపక్షాలు పార్టీలు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇల్లు అర్హులైన పేద బలహీన వర్గాలకు ఇవ్వాలని ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇల్లు అర్హులైన పేదలకు ఇవ్వాలని కొంతమంది కాంగ్రెస్ నాయకులు మీరు కాంగ్రెస్ పార్టీలో చేరితే మీకు ఇల్లు ఇస్తామని అనడం చాలా బాధాకరం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లాటరీ పద్ధతిలో పార్టీలకు అతీతంగా ఇవ్వడం జరిగినది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని లబ్ధిదారులను గుర్తించి లాటరీ పద్ధతిలో పార్టీలకు అతీతంగా ఇల్లు మంజూరు చేయాలని ధర్నా చేయడం జరిగినది ఈ ధర్నా కార్యక్రమంలో శ్రీ పాలశెట్టి తిరుపతిరావు బొర్రా నరసింహారావు కోటా లోకేష్ మధిర మండల నాయకులు మధిర మార్కెట్ మాజీ చైర్మన్ చిత్తార్ నాగేశ్వరావు కార్పొరేటర్ యానం శెట్టి అప్పారావు భాస్కర్ రెడ్డి వంకాయల పాట్టి నాగేశ్వరావు రాయబారపు పుల్లారావు కంచం గోపిగారు బొగ్గుల వీరారెడ్డి ఆళ్ల నాగరాజు ముఖ్య నాయకులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రంథాలయ స్థలం రామాలయానికి కేటాయించాలి

**– నూతి సత్యనారాయణ గౌడ్కు ఆర్యవైశ్యులు, సాయి మణికంఠ భక్త బృందం వినతి**

**వైరా, అక్టోబర్ 22 (మనం న్యూస్):** వైరాలో శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ స్థలాన్ని శ్రీ కోదండ రామాలయానికి కేటాయించాలని కోరుతూ వైరా ఆర్యవైశ్య ప్రముఖులు, సాయి మణికంఠ భక్త బృందం సభ్యులు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్కు వినతిపత్రం అందజేశారు.ఆర్యవైశ్య ప్రముఖుడు రంగా జనార్దన్ ఆధ్వర్యంలో, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్చార్జి గ్రంధి ప్రవీణ్ నేతృత్వంలో ప్రతినిధులు నూతి సత్యనారాయణ గౌడ్ను కలిసి తమ అభ్యర్థనను వివరించారు. వైరాలోని ప్రస్తుత గ్రంథాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులకు ఉపయోగపడేలా గ్రంథాలయాన్ని కళాశాల ప్రాంగణంలోని అనువైన స్థలానికి మార్చాలని కోరారు.అదేవిధంగా, రోడ్డు విస్తరణలో శ్రీ కోదండ రామాలయం స్థలం కొంత కోల్పోయిందని, ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనకు స్థలం అవసరమని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత గ్రంథాలయ స్థలాన్ని రామాలయానికి కేటాయించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై నూతి సత్యనారాయణ గౌడ్ స్పందిస్తూ, ఆర్యవైశ్యుల విజ్ఞప్తిని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి, సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇన్చార్జి ఆత్మకూరి శేషగిరిరావు, గజ్జల కృష్ణమూర్తి, లోకా వేణు, తాటికొండ రాము, వాణి, పెనుగొండ ఉపేంద్రరావు, బోనాల వెంకటేశ్వరరావు, కొణతం రాజారావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, బజారయ్య, మైలవరపు శ్రీనివాసరావు, రమేష్, రంగ స్వర్ణ, నూకల అన్నపూర్ణ, గజ్జల మణి కుటుంబ సభ్యులు, తాటిపల్లి శీను, కృష్ణకుమారి, మాజేటి శివ, నాగసంధ్య, నాళ్ల మాధవి, మిట్టపల్లి శ్రీనివాసరావు, అనుమోలు శ్రీనివాసరావు, ఉమా, గీత, నాళ్ల మల్లేశ్వరి తదితర ఆర్యవైశ్య ప్రముఖులు, సాయి మణికంఠ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# నేల పరీక్షలు, పంటల సంరక్షణ ద్వారా ఆదాయం



**చింతకాని, అక్టోబర్ 22(మనం న్యూస్):** నేల పరీక్షలు, సరైన మందుల వాడకం, పంటల సంరక్షణ ద్వారా రైతులు సుసంపన్నులు అవుతారని మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం నాగులవంచ రైతువేదికలో ఖేతి బచావో. క్షేత్ర బచావో. అభియాన్ (పొలాలను కాపా డుకుందాం) – ఆరోగ్యకరమైన నేల, సుసంపన్న రైతు కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, పొలాలను సంరక్షించడం, సేంద్రియ మందుల వాడకం గురించి రైతులకు మధిర ఏడిఏ ఐ. వాణి శ్రీ వివరించారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ సొసైటీ చైర్మన్ నల్లమోతు శేషగిరి రావు, ఉప సర్పంచ్ శరత్ కుమార్, డి ఎస్ హెచ్ ఓ ఎం. వి. మధుసూదన్ , మండల వ్యవసాయ అధికారి సతీష్, సొసైటీ సీఈవో యాలముడి శ్రీనివాస్ , హార్టికల్చర్ హెచ్ఓ విష్ణు, సొసైటీ డైరెక్టర్ మద్దినేని పరిమిత,విశ్రాంత గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు అంబటి శాంతయ్య, సొసైటీ సిబ్బంది పడిశాల కెనడి రావు, ఏఈఓ లు దారగని కల్యాణి, బత్తుల కార్తీక్, తహియాలతో పాటు రైతులు పాల్గొన్నారు.

మనం



# మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ

# యువకుల శారీరక దారుఢ్య శిక్షణకు పట్టణస్థులకు స్టేడియం కరువు

**– మధిర నియోజకవర్గ హెడ్ క్వార్టర్లో**

**ఎంతో కాలంగా వేదిస్తున్న సమస్య–పట్టించుకోని అధికారులు**

**– పట్టణ ప్రముఖులైనా స్పందించాలని యువకుల వేడుకోలు**

**మధిర, అక్టోబర్ 22 (మనం న్యూస్):** త్వరలో జరుగనున్న తెలంగాణ పోలీస్ రిక్రూట్మెం ట్ కోసం సిద్ధపడుతున్న మది, ర యువతీ యువ కులకు పట్ట ణంలో సరియైన సౌకర్యాలు లేక అవస్తలు పడుతున్నారు. ఉద్యోగ అన్వేషణలో పేద–మధ్య తరగతి కుటుంబాలకు చెందిన యువకులు సిద్ధపడు తున్నారు.కొందరు చివరి అవకాశంగా భావించి దేహాదారుఢ్య శిక్షణకు స్థానికంగా ఉన్న అరకొర సౌకర్యాలతో నెట్టుకొస్తు న్నారు.కొందరు పేద వర్గాలకు చెందిన యువకులు ఆర్థిక భారంతో దూర ప్రాంతాలకు వెళ్లలేక నానా అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా శారీరక శ్రమలేక ఎంతోమంది ప్రజలుబీపీ, షుగర్, హృద్రోగ సమస్యల తో రోగాల బారిన పడుతున్నారు.ప్రతిరోజుఆహ్లాదకరమైన వాతావరణంలో శారీరక శ్రమతో కసరత్తులు చేస్తే ప్రజల ఆరోగ్యం మెరుగు పరచుకోవచ్చని డాక్టర్లు సైతం సలహా ఇస్తున్నారు. కాబట్టి స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టీవిక్రమార్క దృష్టి సారించి తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని యువకులు, పట్టణస్తులు కోరుతున్నారు.అదేవిదంగా ముని్సపల్ అధికారులు,పట్టణ పుర ప్రముఖులు బాధ్యతతో స్పందించి యువకుల శిక్షణకు జూనియర్ మరియు డిగ్రీ కాలేజీ వద్ద ఉన్న స్థలాన్ని తాత్కాలికంగా సిద్దపరచవలసిందిగా యువకులు కోరుతున్నారు.



# ఆదరణ సేవ ఫౌండేషన్లో అన్నదానం



**మధిర, అక్టోబర్ 22(మనం న్యూస్):** మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ లొ మధిర వాస్తవ్యులు (రిటైర్డ్ ఎంపీడీవో) మాదవరపు నాగేశ్వరరావు పుట ్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి భోజన వితరణ కార్యక్ర మాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నాగేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరే ళ్లు ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎల్లప్పు డూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నా రు. ఈ కార్యక్రమంలో మాధవరపు నాగేశ్వరరావు బాబ్లు. కృష్ణ ప్రసాద్. షేర్ ఎన్జీవో గోపాల్ రెడ్డి హనుమంతరావు పాల్గొన్నారు.

# డెత్ క్లైయిమ్ చెక్కును కుటుంబ సభ్యులకు అందజేసిన రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు



**ఎర్రుపాలెం, అక్టోబర్ 22 (మనం న్యూస్):** మండల పరిధిలో రాజుపాలెం సొసైటీ పరిది లో సి.కే.సి రుణం పొందిన స్వర్గీయ స్వర్ణ వెంకట నరసింహారావు ఇటీవల అనారోగ్య ంతో మృతి చెందడంతో నిబంధనల ప్రకారం మంజూరైన 50 వేల రూపాయలు డెత్ క్లైయి మ్ మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు అంద జేశారు ఎర్రుపాలెంలోని డీసీసీబీ బ్యాంకులో రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో డెత్ క్లైయిమ్ను కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థికంగా కొంత ఊరట లభించేలా డెత్ క్లైయిమ్ అందించడం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు రాజుపాలెం సొసైటీ సీఈఓ సొసైటీ డైరెక్టర్ బూసిపల్లి వెంకటరెడ్డి ఎర్రుపాలెం మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కర్నాటి సుధాకర్ రెడ్డి స్వర్గీయ స్వర్ణ వెంకట నరసింహారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మనం



# సత్తుపల్లి

సత్తుపల్లి మున్సిపాలిటీ - సత్తుపల్లి మండలం - వేంసూరు - పెనుబల్లి



## నెగెటివ్ కామెంట్లకు కుంగిపోవద్దు

**- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**

**సత్తుపల్లి, అక్టోబర్ 22, (మనం న్యూస్):** సోషల్ మీడియాలో వచ్చే నెగెటివ్ కామెంట్లకు కుంగిపోకుండా, లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సూచించారు. గురువారం సత్తుపల్లి ద్వారకాపురి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. విజయం సాధించేందుకు అవకాశాలు కల్పించిన వారిని ఎప్పటికీ గుర్తుంచుకోవాలని, లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూల వ్యాఖ్యలకు నిరుత్సాహపడకూడదని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే వాస్తవ సమాచారాన్ని అందిస్తూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.

**ఇన్‌ఫ్లుయెన్సర్లకు అభినందనలు.. సత్కారం...**

ఈ సందర్భంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మట్టా రాగమయి వారందరినీ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రిహాన కమల్ పాషా, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు పాల్గొన్నారు.



## మందపాటి సంతోష్ రెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న సండ్ర

**వేంసూరు, అక్టోబర్ 22 (మనం న్యూస్):** వేంసూరు మండలం కందుకూరు గ్రామానికి చెందిన మందపాటి సంతోష్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా విగ్రహ ప్రతిష్ఠ బ్రోచర్ లాంచింగ్

**మధిర, అక్టోబర్ 22 (మనం న్యూస్):** స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమ బ్రోచర్ లాంచింగ్ మధిర మున్నూరు కాపు కార్యాలయంలో గురువారం నిర్వహించారు. నవంబర్ నెల 15-11-2026 ఆదివారం వంగవీటి మోహనరంగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం మరియు వన సమారాధన మహోత్సవ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన బ్రోచర్ ను మధిర మున్నూరు కాపు కార్యాలయంలో లాంఛనంగా ఆవిష్కరించారు. మున్నూరు కాపు కార్యవర్గ సభ్యులు, అధ్యక్షులు మరియు కుల పెద్దల సమక్షంలో సాదరంగా జరిగింది. అనంతరం అదే రోజున మున్నూరు కాపు కుల బాంధవులందరికీ కార్తీక మాసం సందర్భంగా నిర్వహించనున్న వన ఆత్మీయ సమ్మేళన మరియు వనభోజన కార్యక్రమాల ఏర్పాట్లను చర్చించారు. ఈ వన సమారాధన కార్యక్రమంలో భాగంగా, వనభోజనానికి అవసరమైన మామిడి తోటను మున్నూరు కాపు కార్యవర్గ సభ్యులు, పెద్దలు అందరూ కలిసి పరిశీలించి, వన సమారాధనకు అనువైన తోటను నిర్ణయించడం జరిగింది. మున్నూరు కాపు సంఘ నాయకులు, కార్యవర్గ సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు కొండంత అండ

**- వేంసూరు మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణిలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

**వేంసూరు, అక్టోబర్ 22 (మనం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలు పేద ప్రజలకు కొండంత అండగా నిలుస్తున్నాయని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపూరి కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వేంసూరు మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. వేంసూరు మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ. 25,02,900 విలువైన చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి 37 మంది లబ్ధిదారులకు రూ. 16,09,200 విలువైన చెక్కులను అందజేశారు. వేంసూరు మండలానికి చెందిన మొత్తం 62 మంది లబ్ధిదారులకు రూ. 41,12,100 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడూ, రాష్ట్రంలో



ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వేంసూరు మండల అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి, అక్టోబర్ 22, (మనం న్యూస్):** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ద్వారకాపూరి కాలనీ రోడ్ నంబర్ 6లో నిర్మించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఇందిరమ్మ ఇల్లు' గృహప్రవేశ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇంటి లబ్ధిదారు బూరుగు లలిత గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి లబ్ధిదారులకు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ... పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, తుమ్మల నాగేశ్వర రావు కి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**అనారోగ్యంతో ఉన్న నాయకుడి పరామర్శ..**

గృహప్రవేశ కార్యక్రమం అనంతరం, ద్వారకాపూరి కాలనీకే చెందిన



ఘోనుగంటి లక్ష్మణ చారి ని ఎమ్మెల్యే రాగమయి పరామర్శించారు. ఇటీవల ఆయనకు గుండె సంబంధిత ఆపరేషన్ జరిగి హార్ట్ స్టంట్ వేసిన నేపథ్యంలో, వారి నివాసానికి వెళ్ళి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు చళ్ళగుండ్ల నరసింహారావు, రమేష్ దామర, సింగపాము నాగలక్ష్మి తదితర నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక భద్రత కల్పించడమే ఇందిరా మహిళా డెయిరీ లక్ష్యం

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మానస పుత్రిక ఇందిరా డెయిరీ**

**- మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు**

**చింతకాని, అక్టోబర్ 22 :( మనం న్యూస్):** మహిళలకు ఆర్థిక భద్రత కల్పించి, వారిని ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా డెయిరీ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు వెల్లడించారు. చింతకాని మండల ఛ్రావీ నాగా పుల్లారావు అధ్యక్షతన చింతకాని రైతు వేదికలో గురువారం నిర్వహించిన ఇందిరా మహిళా డెయిరీ లబ్ధిదారుల అవగాహన శిక్షణ శిబిరానికి పశుసంవర్ధక శాఖ జేడీ బోడెపూడి పురేందర్, అంబటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో మహిళల ఆర్థికాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఇందిరా డెయిరీ పథకానికి రూపకల్పన చేసినట్లు తెలిపా రు. 2011లో బోనకల్ మం డలంలో డెయిరీ ఏర్పాటుకు స్థలం కేటాయించినప్పటికీ, అనంతరం వచ్చిన ప్రభు త్వాల నిర్లక్ష్యం కారణంగా పథకం ముందుకు సాగలే దని అంబటి విమర్శించారు. 2024లో కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలో



కి వచ్చిన తర్వాత ఉప ము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో ఈ పథకా న్ని తిరిగి ప్రారం భించేందు కు కృషి చేశారని తెలిపారు. త్వరలోనే లబ్ధిదారులకు గేదె ల పంపిణీ చేపట్టనున్నట్లు అ ంబటి తెలిపారు. పాడి పరిశ్రమ ద్వారా మహిళలు స్వయ ం ఉపాధి పొందుతూ ఆర్థిక ంగా ఎదగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాల ను సద్వినియోగం చేసుకోవాలని అంబటి వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఈ పథకాన్ని అమలు చేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు లబ్ధిదారుల తరఫున అంబటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగార్జున,కాసిం, గాంధీనగర్ సర్పంచ్ ఓర్సు వీరభద్రం, చింతకాని పశువైద్యాధికారి డాక్టర్ రాంజీ, నాగుల వంచ పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, మధిర ఇందిరా డెయిరీ ఎపియం లక్ష్మణరావు, మండల నాయకులు ఆలస్యం బసవయ్య, తాలూరి రమేశ్, వెలుగు సీసీలు, గ్రామ దీపికలు, మహిళా లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మనం




# కల్లూరు

**కల్లూరు మున్సిపాలిటీ - కల్లూరు మండలం - తల్లాడ**

# సర్పంచులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి..

**– మాస్ లైన్ నాయకులు లాల్ మియా..**

**తల్లాడ, అక్టోబర్ 22 (మనం న్యూస్):** ఇందిరమ్మ ఇల్లు లాటరీ పద్ధతిలో కేటాయించాలని సర్పంచులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, కాంగ్రెస్ వారితో ఉన్న ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని, ప్రధానమైన డిమాండ్లతో ఖమ్మం ధర్నా చౌకులో నిరసన సదస్సు సిపిఐ. సిపిఎం. టిఆర్ఎస్. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. న్యూ డెమో క్రసీ. న్యూ డెమోక్రసీ చంద్రన్న వర్గం అఖిలపక్ష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తిమ్మక్క పేట సర్పంచ్ రేపాకుల సుభద్ర. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ శివలిం గం.లాల్మియా .వడ్డే సత్యం. చింతల వెంకటేశ్వర్లు. గోగుల సోము లు.



మేడికొండలరావు.అప్పారావు, నరేందర్ పెద్ద వెంకట్ చిన్న వెంకటి శ్రీను, జాన్ పుల్లమ్మ రమేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఖమ్మం ధర్నాలో తల్లాడ బీఆర్ఎస్ నాయకులు..

**తల్లాడ, అక్టోబర్ 22 (మనం న్యూస్):** రాష్ట్రంలో సర్పంచుల అధికారాలను గౌరవించాలని, ఇందిరమ్మ ఇళ్ళను నిరుపేదలకు లాటరీ ద్వారా పంపిణీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల పార్టీ నాయకులు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, అన్నారు గూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, తల్లాడ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట లాల్, నాయకులు బద్దం కోటిరెడ్డి, రుద్రాక్ష బ్రహ్మం, సంఘసాని



శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# గ్రానైట్ అధ్యక్ష పదవి రేసులో షేక్. నజీర్ పాషా..

**– యూనియన్ లో సుదీర్ఘ అనుభవం ఆయన సొంతం..**

**– అన్నారుగూడెంకు దక్కనున్న జిల్లా పదవి..**

**తల్లాడ, అక్టోబర్ 22 (మనం న్యూస్):** ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ లో జిల్లా అధ్యక్ష పదవి రేసులో షేక్. నజీర్ పాషా ముందు వరసలో ఉన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఆయన గత 25 ఏళ్లుగా గ్రానైట్ యూనియన్ లో విధులు నిర్వహిస్తున్నారు. యూనియన్ లో అనేక పదవులను పొందిన ఆయన ఈసారి అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్నాడు. గ్రానైట్ లో సుదీర్ఘ అనుభవం కలిగిన నజీర్ ఈసారి గెలుపే ధ్యేయంగా తన వ్యూహాన్ని రచిస్తున్నారు. గ్రానైట్ లో, యూనియన్ లో అందరితో కలివిడితో ఉండే ఆయన గెలుపు నల్లేరుపై నడకల ఉందని పలువురు చర్చించుకోవడం విశేషం.

**ముగ్గురు మధ్య పోటీ..**

గ్రానైట్ మార్కర్ యూనియన్ అధ్యక్ష పదవి కోసం ముగ్గురు పోటీపడుతున్నారు. షేక్ నజీర్, వెంకటేష్, నునావత్ కిషన్ లు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అందులో ప్రధమంగా నజీర్ పేరు వినబడుతుంది. ఈ పదవి రెండేళ్లపాటు కొనసాగుతోంది.

**ఈసారి గెలుపు నాదే.. నజీర్**



ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఎన్నికల్లో ఈసారి తానే గెలుపొందుతానని షేక్. నజీర్ ధీమా వ్యక్తం చేశారు. అందరితో పరిచయాలు ఉన్న తనకు ఈసారి ప్రజలు పట్టం కడతా రని ఆశాభావం వ్యక్తం చేశా రు.యూనియన్ సభ్యు లు తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గె లిపించాలని ఆయన కోరారు.





# విజయ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే రాగమయి..

**తల్లాడ, అక్టోబర్ 22 (మనం న్యూస్):** తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన నారపోగు రమేష్ బాబు కుమారుడు విజయ్ సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ సన్మానం చేశారు. రక్తదాన శిబిరాలు, అన్నదాన కేంద్రాలు పేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న యూట్యూబ్ యాంకర్ గా పనిచేస్తున్న విజయం గుర్తించి శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్అండ్‌బి రోడ్ల విస్తరణ పనులకు త్వరలో భూమి పూజ

**– శంకుస్థాపన పైలాన్ నిర్మాణ స్థలాలను ఆర్అండ్‌బి డిఈ రాంబాబు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు**

**ఎర్రుపాలెం,అక్టోబర్ 19 (మనం న్యూస్):**మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఎర్రుపాలెం నుండి గంగినేని రోడ్డు రెండు లైన్ల రహదారి కొరకు 22 కోట్లు ఎర్రుపాలెం నుండి మధిర నాలుగు లైన్ల రహదారి నిర్మాణం కొరకు 110 కోట్లు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్,నంద్రు వెంకటేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కంచర్ల వెంకట నరసయ్య,కడియం శ్రీనివాసరావు, కోటపాటి తిరుమల్ రావు,దేవరకొండ రాజీవ్ గాంధీ,మొగిలి అప్పారావు,సముద్రాలు పురుషోత్తమరావు తదితరులు పాల్గొన్నారు.





# వెట్టి చాకిరి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : కలెక్టర్ దివాకర టిఎస్

**వెట్టి చాకిరి నిర్మూలనపై వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**ఖమ్మం, అక్టోబర్ 22(మనం బ్యూరో):** సమాజంలో అనాదిగా కొనసాగుతున్న వెట్టి చాకిరి, బానిసత్వం వంటి దురాచారాలను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. వెట్టి చాకిరి నిర్మూలనపై కార్మిక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్ను గురువారం ఖమ్మం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం అసంఘటిత రంగ కార్మికులకు వెట్టి చాకిరి నిర్మూలన, కార్మిక హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, వెట్టి చాకిరి అనేది మానవ హక్కులకు, వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించే అమానవీయ విధానమని, సమాజంలో ప్రతి ఒక్కరికీ గౌరవప్రదంగా జీవించే హక్కు ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్మికులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఎవరైనా బలవంతంగా పనులు చేయించడం, శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వకుండా పనిచేయించుకోవడం వంటి అన్యాయాలకు పాల్పడితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వెట్టి చాకిరి నిర్మూలనకు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రచార కార్యక్రమం ద్వారా అసంఘటిత రంగ కార్మికులకు వెట్టి చాకిరి నిర్మూలన, కార్మికుల హక్కులు, అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణలు, ఫిర్యాదుల పరిష్కార విధానాలపై అవగాహన కల్పించనున్నారు. ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు, క్వారీలతో పాటు వెట్టిచాకిరీ చోటుచేసుకునే అవకాశం ఉన్న ఇతర పని ప్రదేశాల్లోని అసంఘటిత, ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న కార్మికరంగాలపై ఈ ప్రచారం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని, సమాజంలో వెట్టి చాకిరికి తావులేకుండా, ప్రతి కార్మికుడు స్వేచ్ఛగా, ఆత్మగౌరవంతో జీవించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎం. కోటేశ్వరులు, జిల్లా కార్మిక శాఖ సహాయ కమీషనర్ పి. కృష్ణవేణి, సహాయ కార్మిక అధికారి ఓ. రమేష్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ భాస్కర్, జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, ఎఐడి ఎన్జీఓ శ్రీనివాస్, గజ్వేల్ కళాబృందానికి చెందిన వంశీ, రాధా, ప్రతాప్, వేణు, లత, సునీల్, బాబు తపాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..

# కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

## నిజాయితీగల అధికారి మృతిపై సమగ్ర విచారణ జరపాలి

### - డీటీ అనంతుల లక్ష్మీనారాయణ మృతికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
### - ఎస్పీ రోహిత్ రాజుకు వినతిపత్రం అందజేసిన జిల్లా పద్మశాలి సంఘం నాయకులు

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 22 (మనం న్యూస్):** పాల్వంచ డిప్యూటీ తహసీల్దార్ అనంతుల లక్ష్మీనారాయణ మృతికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, ఈ ఘటనకు బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పద్మశాలి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజును కలిసి వినతిపత్రం అందజేశారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీగా, నిబద్ధతతో విధులు నిర్వహించిన లక్ష్మీనారాయణ అకాల మరణం పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయనను కొందరు వ్యక్తులు, నకిలీ విలేకరుల ముసుగులో ఉన్నవారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు వేధించినట్లు వస్తున్న వార్తలపై ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో లక్ష్మీనారాయణను వేధించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను గుర్తించి, ఆయన మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో విచారణ చేపట్టాలని కోరారు.



విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు వై.ఎస్. రావు, గుండు రవి, దోమల కిషోర్, ఆడెపు నాగరాజు, దోమల ప్రవీణ్, కోడూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేర పరిశోధన ఎలా జరుగుతుంది? విద్యార్థులకు పోలీసుల ప్రత్యక్ష ప్రదర్శన!

### - కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్.. 300 మంది
### - విద్యార్థులకు వివిధ విభాగాల పనితీరుపై అవగాహన

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 22 (మనం న్యూస్):**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఆన్‌లైన్ ఓపెన్ హౌస్, ఓపెన్ హౌస్ కార్యక్రమాలను నిర్వహించారు. కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖలోని వివిధ విభాగాల విధులు, బాధ్యతలు, నేరాల నియంత్రణలో వాటి ప్రాధాన్యతను అధికారులు వివరించారు.షీ టీమ్స్ ద్వారా మహిళలు, బాలికల భద్రతకు తీసుకుంటున్న చర్యలు, వేధింపుల నివారణ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ద్వారా మానవ అక్రమ రవాణా నిరోధం, భరోసా కేంద్రం ద్వారా బాధితులకు అందించే సహాయం, కౌన్సెలింగ్ సేవల గురించి అవగాహన కల్పించారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ మహిళల రక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.ఫింగర్ ప్రింట్ విభాగం, క్లూస్ టీమ్ నేరస్థలాల్లో ఆధారాల సేకరణ, వేలిముద్రల విశ్లేషణ, శాస్త్రీయ పద్ధతుల్లో నేర పరిశోధన చేసే విధానాలను తెలియజేశారు. బాంబ్ డిస్పోజల్ టీమ్ ఉపయోగించే పరికరాలు, ప్రమాదాల నివారణ చర్యలు, డాగ్ స్క్వాడ్ సేవలు, పోలీస్ కమ్యూనికేషన్ విభాగం పనితీరును విద్యార్థులకు వివరించారు. ఓపెన్ హౌస్ ద్వారా పోలీస్ శాఖ వినియోగించే పరికరాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం కల్పించారు.చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, మహిళలు, బాలల భద్రతకు సంబంధించిన అంశాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఆదినారాయణ, సీఐలు శ్రీనివాస్, రాము, వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, జితేందర్, యాసీన్, ఎస్సైలు శ్రీనివాస్, అరుణ, రమాదేవి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నీళ్లపై జిల్లాకు మొండిచేయి!

### - నాలుగు నియోజకవర్గాలకు చుక్క నీరు లేదు.. జిల్లా మంత్రులు ఏం చేస్తున్నట్లు?
### - తుమ్మల వ్యాఖ్యలు జిల్లా రైతాంగానికి అన్యాయం చేసేలా ఉన్నాయి
### - సాగునీటి సాధనకు జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తాం: సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం, టౌన్ అక్టోబర్ 22 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సాగునీటి విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని, సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి నీరందించడంలో జిల్లా మంత్రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఆరోపించారు. ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఎవరికి అందుతున్నాయి? నిధులు ఎక్కడికి వెళ్తున్నాయి? జిల్లా రైతాంగానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? అని ఆయన ప్రశ్నించారు. గురువారం కొత్తగూడెంలోని మంచికంటి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తున్నారా?**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టు పరిశీలన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసే విధంగా ఉన్నాయని మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. గోదావరి నీటిని ఒడిసిపట్టి వినియోగించుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, జిల్లా రైతాంగానికి సాగునీరు అందించే విషయంలో స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని రైతులకు సాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీల అమలు ఏమైందని నిలదీశారు.

**నాలుగు నియోజకవర్గాలకు చుక్క నీరు రావడం లేదు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు, కొత్తగూడెం, పినపాక, భద్రాచలం నియోజకవర్గాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా చుక్క నీరు కూడా అందడం లేదని ఆయన ఆరోపించారు. జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉన్నప్పటికీ, ఈ సమస్యపై వారు నోరు మెదపకపోవడం విచారకరమన్నారు. రైతుల సాగునీటి సమస్యలను పరిష్కరించాల్సిన నాయకులు మౌనం వహించడం వల్ల జిల్లాకు నష్టం జరుగుతోందని విమర్శించారు.

**కిన్నెరసాని, రోళ్లపాడు ప్రాజెక్టుల సంగతేంటి?**

జిల్లాలో సాగునీటి అవసరాలను తీర్చగల కిన్నెరసాని, రోళ్లపాడు ప్రాజెక్టుల గురించి పట్టించుకోకుండా, లంకాసాగర్‌కు నీటిని తరలించేందుకు ప్రణాళికలు రూపొందించడం ఎంతవరకు



సమంజసమని మచ్చ వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సాగునీరు అందించే అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రాజెక్టుల అభివృద్ధి, నిర్వహణ, సాగునీటి పంపిణీపై ప్రభుత్వం సమగ్ర దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

**సీతమ్మ సాగర్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి**

సీతమ్మ సాగర్ బహుళ ప్రయోజనాల ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. జిల్లాలోని చెరువులను సాగునీటి వనరులతో అనుసంధానించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని, అవసరమైన నిధులను కేటాయించి పనులు చేపట్టాలని కోరారు. ప్రాజెక్టుల నిర్మాణం, సాగునీటి పంపిణీ విషయంలో స్పష్టమైన విధానాన్ని ప్రకటించి, జిల్లా రైతాంగానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**సాగునీటి కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తాం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సాగునీరు అందించే వరకు పోరాటం కొనసాగిస్తామని మచ్చ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. జిల్లా రైతాంగానికి జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి వివరించి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. రైతుల సాగునీటి హక్కుల సాధనకు జిల్లా ప్రజలు, రైతులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని నియోజకవర్గాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కొలగాని బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడి కుటుంబానికి అండగా ఉంటాం

### స్వచ్ఛ ఆటో డ్రైవర్ శ్రీహరి మృతి బాధాకరం
### కార్మికుల సంక్షేమానికి కార్పొరేషన్ కట్టుబడి ఉంది: మేయర్ మూడ్ గణేష్

**చుంచుపల్లి, అక్టోబర్ 22(మనం న్యూస్):** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 58వ డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆటో డ్రైవర్ కె. శ్రీహరి (38) ఆకస్మిక మృతి తీవ్ర విచారకరమని కొత్తగూడెం నగర మేయర్ మూడ్ గణేష్ అన్నారు. అకాల మరణం చెందిన కార్మికుడి కుటుంబానికి



కార్పొరేషన్ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**చుంచుపల్లి :** మండలం గాంధీ కాలనీకి చెందిన స్వచ్ఛ ఆటో డ్రైవర్ కె. శ్రీహరి గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మేయర్ మూడ్ గణేష్ వెంటనే మృతుడి స్వగృహానికి చేరుకుని, శ్రీహరి పార్థివదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణ కోసం నిత్యం శ్రమిస్తూ, నగర పారిశుద్ధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషించే కార్మికుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. పారిశుద్ధ్య కార్మికులు నగర పరిశుభ్రత కోసం అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి కార్పొరేషన్ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, శ్రీహరి కుటుంబాన్ని ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం మృతుడి భార్యను, వృద్ధురాలైన తల్లిని మేయర్ పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్మికుడి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గెద్దాడ నగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, చుంచుపల్లి మండల సీపీఐ కార్యదర్శి వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొని శ్రీహరి పార్థివదేహానికి నివాళులర్పించారు. స్వచ్ఛ ఆటో డ్రైవర్ శ్రీహరి మృతిపట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## శ్మశానవాటికలో సౌకర్యాలు కరువు.. బోరు మంజూరైనా ఏర్పాటు ఎక్కడ?

### - దారి లేదు.. నీటి సౌకర్యం లేదు.. 23వ డివిజన్ శ్మశానవాటికలో కష్టాలు

**సుజాతనగర్, అక్టోబర్ 22 (మనం న్యూస్):** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ ఎదుర్ల వాగు సమీపంలోని శ్మశానవాటికలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంత్యక్రియలు నిర్వహించేందుకు వచ్చే ప్రజలకు శ్మశానవాటికకు వెళ్లే దారి సరిగా లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.ముఖ్యంగా శ్మశానవాటికలో నీటి సౌకర్యం లేకపోవడం మరింత సమస్యగా మారింది. సంక్షేమ నిధుల ద్వారా బోరు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు బోరు ఏర్పాటు చేయలేదని స్థానికులు వాపోతున్నారు. అంత్యక్రియలు, ఇతర కర్మకాండలు నిర్వహించే సమయంలో నీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోందని తెలిపారు.శ్మశానవాటికకు వెళ్లే మార్గాన్ని మెరుగుపరచడంతో పాటు మంజూరైన బోరును వెంటనే



ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పించాలని స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎదురుగడ్డలో అర్ధరాత్రి వరకు బెల్ట్ షాపుల దందా!

**- రాజకీయ అండదండలతోనే విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారా?**
**- బెల్ట్ షాపులను రాత్రి 9 గంటలకే మూసివేయాలి.. పోలీసు నిఘా పెంచాలి**
**- డీఎస్పీ ఆదినారాయణకు స్థానిక ప్రజల విజ్ఞప్తి**




**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 22 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డ పంచాయతీలో బెల్ట్ షాపుల నిర్వహణపై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. రాత్రి వేళల్లో మద్యం విక్రయాలపై నియంత్రణ లేకపోవడం, అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా కొన్ని ప్రాంతాల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. రాత్రి ఒంటిగంట, రెండు గంటల వరకు సైతం బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయనే స్థానికుల ఫిర్యాదులపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**యువకుడి హత్య ఘటనతోనైనా మార్పు రావాలి!**

ఎదురుగడ్డలో ఇటీవల చోటుచేసుకున్న యువకుడి హత్య ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో విచారణ జరగాల్సి ఉండగా, రాత్రివేళల్లో మద్యం విక్రయాలు, అసాంఘిక కార్యకలాపాలపై కూడా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. బెల్ట్ షాపుల వద్ద మద్యం అందుబాటులో ఉండటం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని కొందరు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ ఘటనకు బెల్ట్ షాపులే కారణమని నిర్ధారించడానికి దర్యాప్తులో వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.ఒకవైపు యువకుడి మృతి కుటుంబంలో తీరని విషాదాన్ని నింపగా, మరోవైపు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉంది. ఘటన జరిగిన తర్వాత మాత్రమే స్పందించడం కాకుండా, ముందస్తు నిఘా, అక్రమ మద్యం విక్రయాల నియంత్రణ, రాత్రివేళల్లో పోలీసుల గస్తీ వంటి చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**రాజకీయ పలుకుబడి ఉందనే ఆరోపణలు!**

ఎదురుగడ్డ పరిసర ప్రాంతాల్లో కొన్ని బెల్ట్ షాపులు రాజకీయ నాయకుల అండదండలతో కొనసాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది.చట్టానికి ఎవరూ అతీతులు కాదనే విషయాన్ని అధికారులు తమ చర్యల ద్వారా నిరూపించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. బెల్ట్ షాపుల నిర్వహణకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు తేలితే, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**డీఎస్పీ ఆది నారాయణకు ప్రజల కృతజ్ఞతలు**

ఇటీవల జరిగిన ఘటన అనంతరం డీఎస్పీ ఆది నారాయణ పరిస్థితిని అదుపులో ఉంచేందుకు అనుభవంతో వ్యవహరించి, స్థానిక ప్రజల్లో ఆందోళనలు మరింత పెరగకుండా చర్యలు తీసుకున్నారని ప్రజలు ప్రశంసిస్తున్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తును కొనసాగించాలని కోరుతున్నారు.బాధిత కుటుంబానికి సంబంధించిన పదకొండో రోజు కార్యక్రమం పూర్తయ్యేంతవరకు మాత్రమే కాకుండా, ఆ తర్వాత కూడా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎదురుగడ్డ పంచాయతీలో పోలీసుల గస్తీ పెంచి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**రాత్రి 9 గంటలకే బెల్ట్ షాపులు మూసివేయాలి!**

బెల్ట్ షాపుల కారణంగా రాత్రివేళల్లో గొడవలు, అశాంతి ఏర్పడే అవకాశాలున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాత్రి 9 గంటలకే మద్యం విక్రయాలు నిలిపివేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న దుకాణాలను గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు రాత్రివేళల్లో భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణం కల్పించాలని పోలీసు అధికారులను అభ్యర్థిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా పోలీసులతో సమన్వయం చేసుకుంటూ అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచిస్తున్నారు.

**ప్రజలకు భద్రత కల్పించడమే ప్రథమ కర్తవ్యం!**

ఎదురుగడ్డలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు. రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో వాటికి అతీతంగా చట్టప్రకారం వ్యవహరించి, ప్రజలకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.బెల్ట్ షాపుల నిర్వహణపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.ప్రజల ప్రశ్న ఒక్కటే.. యువకుడి హత్య ఘటనతోనైనా అధికారులు మేల్కొంటారా? ఎదురుగడ్డలో అర్ధరాత్రి వరకు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బెల్ట్ షాపులపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారు? ప్రజలకు భద్రత కల్పించేందుకు పోలీసు, ఎక్సైజ్ శాఖలు ఇప్పటికైనా సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# దక్షిణ మధ్య రైల్వే డీఆర్‌యూసీసీ సభ్యుడిగా భీమా శ్రీధర్

**- నియామకానికి కృషి చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు ప్రత్యేక కృతజ్ఞతలు**
**- రైల్వే ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. భీమా శ్రీధర్**



**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 22 (మనం న్యూస్) :** దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని సికింద్రాబాద్ డివిజన్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ (డీఆర్‌యూసీసీ) సభ్యుడిగా భీమా శ్రీధర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. తన నియామకానికి ప్రత్యేక చొరవ తీసుకొని సహకరించిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు భీమా శ్రీధర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా భీమా శ్రీధర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి, దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో సభ్యుడిగా అవకాశం కల్పించేందుకు కృషి చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో, సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.రైల్వే ప్రయాణికులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని సంబంధిత రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, రైల్వే స్టేషన్లలో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం, ప్రయాణ సమయంలో ప్రయాణికులు ఎదుర్కొనే ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు.రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ ద్వారా ప్రయాణికుల అభిప్రాయాలు, సూచనలు సంబంధిత అధికారులకు చేరవేసి, సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ, రైల్వే ప్రయాణికుల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని భీమా శ్రీధర్ వెల్లడించారు.తనకు ఈ అవకాశం కల్పించడంలో సహకరించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు మరోసారి కృతజ్ఞతలు తెలుపుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని భీమా శ్రీధర్ స్పష్టం చేశారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్

## మహిళా హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు నిర్మించాలి

**- డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో ఖమ్మంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర 3వ మహాసభలు**
**- నేడు ఖమ్మంలో జరిగే సన్నాహక సమావేశానికి మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలి**
**- మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి పిలుపు**



**కొత్తగూడెం టౌన్ అక్టోబర్ 22 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి పిలుపునిచ్చారు. డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో ఖమ్మం నగరంలో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు మహిళా సమాఖ్య నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని ఆమె కోరారు.రాష్ట్ర మహాసభల నిర్వహణకు సంబంధించి శుక్రవారం ఖమ్మం బైపాస్ రోడ్డులోని వాసిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో మహాసభల ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలల నుంచి సుమారు 200 మంది మహిళా సమాఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక సంస్థల మహిళా ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, మహిళల హక్కుల పరిరక్షణకు సంఘటిత పోరాటాలు ఎంతో అవసరమని మున్నా లక్ష్మి కుమారి పేర్కొన్నారు. మహిళలకు సమాన హక్కులు, సామాజిక న్యాయం కల్పించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి మహిళా సంఘాలు మరింత చురుకైన పాత్ర పోషిం చాలని అన్నారు.ఖమ్మంలో జరగనున్న రాష్ట్ర 3వ మహాసభలు మహిళా ఉద్యమానికి మరింత బలాన్ని చేకూర్చేలా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ మహాసభల విజయ వంతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, అనుసరించాల్సిన కార్యాచరణపై సన్నాహక సమావే శంలో చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.జిల్లాలోని మహిళా సమాఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రజాప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కుని సన్నాహక సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరై, రాష్ట్ర మహాసభల విజయవంతానికి తమ వంతు సహకారం అందించాలని మున్నా లక్ష్మి కుమారి విజ్ఞప్తి చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం



**చంద్రుగొండ అక్టోబర్ 22 (మనం న్యూస్) :** క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన చంద్రగొండ జట్టు దసరా పండుగను పునస్కరించుకొని చంద్రగొండ మండలం తిప్పనపల్లి గ్రామపంచాయతీ మహమ్మద్ నగర్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో చంద్రుగొండ గలీజ్ గాయ్స్ జుట్టు విజయం సాధించింది. తిప్పనపల్లి గ్రామానికి చెందిన నాసిర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో నాలుగు మండలాల క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ఫైనల్లో చంద్రుగొండ జుట్టు విజయం సాధించి ట్రోఫీని, ప్రైజ్ మనీని గెలుచుకుంది. ఈ సందర్భంగా విజయం సాధించిన జట్టును మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రధాని ప్రతిమ దహనం హేయమైన చర్య బిజేపి



**చంద్రుగొండ అక్టోబర్ 22 (మనం న్యూస్) :** హిందూ మనోభావాన్ని దెబ్బతీస్తున్న పీఎం మోడీ ప్రతిమను ఎన్.ఎస్.యు.ఐ నాయకులు దహనం చేయడం హేయమైన చర్య అని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నల్లమోతు రఘుపతిరావు అన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో జరిగిన చర్యపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం చంద్రుగొండ ఎస్సై విజయ కుమారి ని ఆయన పార్టీ నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఇలాంటి చర్యల ద్వారా హిందువుల మనోభావాలను కించపరిచినట్లేనని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుక్కడపు రామారావు, భోగి కృష్ణ, భూక్యా కుమార్ నాయక్, మోహన్ నాయక్, జంగా సత్యనారాయణరెడ్డి, సతీష్, వెంకటేష్, వేణు పాల్గొన్నారు.

మనం



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం

## పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న : చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు

**- కేటీపీఎస్ - 5, 6 దశలలో సాయన్న 174 వ జయంతి ఉత్సవాలు**



**పాల్వంచ, అక్టోబర్ 22(మనం న్యూస్):** నిజాం రాష్ట్రంలో ఒక సమాంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పండుగ సాయన్న ముదిరాజ్ పేద ప్రజల్లో చిరస్థాయి గుర్తింపు పొందారని కేటీపీఎస్ 5,6 దశల సిఈ ఎం ప్రభాకర్ రావు అన్నారు. కేటీపీఎస్ ఐటీ కాన్ఫరెన్స్ హాల్ 5వ దశ నందు పండుగ సాయన్న ముదిరాజ్ 174 వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావు ప్రసంగిస్తూ.. పండుగ సాయన్న ముదిరాజ్ సాధారణ కుటుంబంలో జన్మించి, నిజాం రాజ్యంలో ఒక సమాంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకలి తీర్చిన మహనీయుడని కొనియాడారు. చరిత్రపుటలలో మరుగున పడిన గొప్ప వీరుని జన్మదినాన్ని జరుపుకోవటం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. అలాగే సాయన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములవ్వాలని పిలుపునిచ్చారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల వారికి తమ వంతు సాయం అందించాలని, అదే పండుగ సాయన్న ముదిరాజ్ కిచ్చే ఘన నివాళి అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ప్రభాకర రావుతో పాటు ఎస్ఈలు సత్యనారాయణ, జివి ధర్మారావు, పి కృష్ణ, ఎం వి ఎల్ ఎన్ రవికుమార్, డిప్యూటీ సిసిఏ రామారావు, కార్యక్రమ నిర్వాహకులు, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం రాధా కృష్ణ, ఇంజనీర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత సాయన్న చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించారు.

## ఆదివాసి హక్కుల కోసం ఉద్యమించిన నేత కొమరం భీమ్ : వక్తలు

**- భీమ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి**

**- పాల్వంచలో కొమరం భీమ్ జయంతి వేడుకలు**



**పాల్వంచ, అక్టోబర్ 22(మనం న్యూస్):** ఆదివాసి హక్కుల సాధనకు అలుపెరగని పోరాటం చేసిన కొమరం భీమ్ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. కొమరం భీమ్ 125 వ జయంతి సందర్భంగా కొమరం భీమ్ కార్యాలయం పాల్వంచ కార్యాలయం నందు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమించిన కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని నేతలు పిలుపునిచ్చారు. ఆదివాసీల హక్కులు చట్టాలను సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలని తెలిపారు. ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించాలని పేర్కొన్నారు. ఆదివాసి యువత అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు. భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తూ.. భవిష్యత్తు తరాలకు భరోసా ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘ నాయకులు, సోయం సత్యనారాయణ, జీఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్, మాజీ ఎంపీపీ వర్స నారాయణ, తెల్ల ముత్తయ్య దొర, పాయం రఘుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ "టీవీ" కి పుత్ర శోకం

**- అనారోగ్యంతో కుమారుడు ఫణీంద్ర మృతి**



**పాల్వంచ, అక్టోబర్ 22(మనం న్యూస్):** హౌసింగ్ కార్పొరేషన్ లో సుదీర్ఘకాలం పనిచేసి, ఏఈ గా విశిష్ట సేవలందించిన తిప్పర్తి వేంకటేశ్వర్లు (టీవీ ) ఏకైక కుమారుడు ఫనీంద్ర(33) గురువారం అనారోగ్యంతో అకాల మృతి చెందారు. కొద్ది రోజులుగా ఫనీంద్ర అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. ఖమ్మం ఓ వైద్య శాలలో చికిత్స పొందుతూ.. గురువారం మధ్యాహ్నం మృతి చెందారు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో కుటుంబంలో విషాదం అలుముకొంది. మృతునికి ఓ కుమారుడు. మృత దేహాన్ని రాజకీయాల కతీతంగా పలువురు ప్రముఖులు సందర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. టీవీ కి ఓ కుమారుడు, కుమార్తె ఇద్దరు పిల్లలు. కాగా, మృతుడు ఫనీంద్ర పెద్దోడు.

## లక్ష్మీనారాయణ బలవన్మరణంపై సమగ్ర విచారణ

**- బాధ్యులపై చట్టప్రకారం చర్యలు - బాధిత కుటుంబానికి న్యాయం చేస్తాం: ఎస్పీ భరోసా**

**- పద్మశాలి నేతల విజ్ఞప్తిపై స్పందించిన ఎస్పి**



**పాల్వంచ, అక్టోబర్ 22(మనం న్యూస్):** భద్రాచలం ఓ ప్రైవేట్ లాడ్జిలో ఇటీవల పాల్వంచ హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ బలవన్మరణానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పద్మశాలి సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌ను గురువారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ కుమార్తె తన తండ్రి మృతికి కారణమైన పరిస్థితులపై విచారణ జరిపి, బాధ్యులను శిక్షించాలని కన్నీటిపర్యంతమయ్యారు. పద్మశాలి సంఘం నాయకులు సైతం నిష్పక్షపాత విచారణ జరిపి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**బాధ్యులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు: ఎస్పీ**

వినతిపై స్పందించిన ఎస్పీ స్పందించారు. కేసును క్షుణ్ణంగా విచారించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తామని తెలిపారు. నిందితులు ఏ స్థాయిలో ఉన్న చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బాధ్యులుగా తేలిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు వై.ఎస్. రావు, గుండు రవికుమార్, వేముల ప్రసాద్ బాబు, వేముల సతీష్, వేముల మధుకర్, ఇమంది ఉదయ్ కుమార్, పుట్టా శంకరయ్య, తోటకూర శ్రీనివాసరావు, పిండిపోలు కన్నయ్య, దోమల కిషోర్, బొమ్మ రామకిషోర్, దోమల ప్రవీణ్, పెగడ శంకర్, ఆడెపు నాగరాజు, రాగిణి వెంకటేశ్వర్లు, వేల శివ, వేల జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.సి. ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

**- డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల - ఓటర్ల నమోదు చేయించేలా కృషి చేయాలి**

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం కావాలి**



**పాల్వంచ, అక్టోబర్ 22(మనం న్యూస్):** ఎం.ఎల్.సి. ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలని డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం లో ఎం.ఎల్.సి ఎన్నికల సమయాత్త సమావేశం గురువారం ఏర్పాటుచేశారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డిసిసి అధ్యక్షురాలు తోటదేవి ప్రసన్న ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. మూడు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 75 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఎం.ఎల్.సి ఎన్నికలకు గాను కాంగ్రెస్ కార్యకర్తలు ఓటర్ల నమోదులో చురుగ్గా పాల్గొనాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, సర్పంచులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ ముగింపు

**- దేవాలయం కమిటీ, నిర్వాహకులను సన్మానించిన కొత్వాల దంపతులు**

**- లాటరీ లక్కీ డ్రా తీసి విజేతలను ప్రకటించిన కొత్వాల**



**పాల్వంచ, అక్టోబర్ 22(మనం న్యూస్):** పాత పాల్వంచ మైసమ్మ తల్లి దేవాలయంలో గత 10 రోజులుగా జరిగిన శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. దేవాలయం ప్రాంగణంలో గురువారం ముగింపు వేడుకలను నిర్వహించారు. ఈ ముగింపు వేడుకల్లో డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్కీ డ్రా తీసి విజేతలను ప్రకటించి, అభినందించారు. వేడుకలు నిర్వహించిన దేవాలయం పూజారులను, కమిటీ సభ్యులను, మహిళలను, యువకులను, నిర్వాహకులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. గతంలో లేని విధంగా ఈసారి వేడుకలు ఘనంగా జరిగాయని అన్నారు. భారీగా కార్యక్రమాలు నిర్వహించిన కమిటీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అగ్నిమాపకాధికారి క్రాంతి, కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కొసూరి కిరణ్‌కుమార్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్, వెలివెంటి సుబ్రహ్మణ్యం, అగ్నిమండలం భాస్కర్, తన్నీరు మణికంఠ, పాశం నాసరయ్య, బర్ల పాపారావు, దండు మణి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ అమ్మవారి మండపంలో మహా అన్నదానం



**పాల్వంచ, అక్టోబర్ 22(మనం న్యూస్):** గాంధీనగర్ 44 డివిజన్ కనకదుర్గ అమ్మ వారు మండపంలో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా పూజలందుకొన్నారు. భారీ ఊరేగింపుతో భద్రాచలం గోదావరి నిమజ్జనం ముగించుకొని, మహా అన్నదానం మండపంలో గురువారం నిర్వహించారు. భారీ సంఖ్యలో అన్నదానం స్వీకరించారు. కమిటీ సభ్యులు కేసుపాక వెంకటేశ్వర్లు, లక్ష్మి దుర్గా, కొత్తపల్లి విజయ్, కోయిల పద్మ, శివ, సాహితీ, పెయింటర్ వెంకటేశ్వరరావు ఫ్యామిలీ, టింకరింగ్ చారి, 44వ డివిజనల్ కార్పొరేటర్ వీసంశెట్టి విశ్వేశ్వరరావు, రామలింగం తదితరులు పాల్గొని, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఢిల్లీలో జాతీయ స్థాయి సెమినార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

### –గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పారిశ్రామిక పెట్టుబడులు, గిరిజన యువతకు ఉపాధి అవకాశాలపై చర్చ

**దమ్మపేట,అక్టోబర్ 22 (మనం న్యూస్) :** దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి సెమినార్‌లో తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, పాల్గొన్నారు.వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన రాజకీయ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, సామాజిక సంస్థల ప్రతినిధులతో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహం, గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ తన అభిప్రాయాలను వెల్లడించారు.వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ, పారిశ్రామిక, వ్యాపార, సామాజిక రంగాల ప్రముఖులు ఒకే వేదికపై సమావేశమైన ఈ సెమినార్ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అభిప్రాయాలను పంచుకునేందుకు వేదికగా నిలిచింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అభివృద్ధి అవకాశాలు, వెనుకబడిన ప్రాంతాల పురోగతికి తీసుకోవాల్సిన చర్యలు, యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించే మార్గాలు వంటి అంశాలపై చర్చలు జరిగాయి.

**గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత**

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి, అక్కడి ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వంటి గిరిజన జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, రవాణా వంటి మౌలిక సదుపాయాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను సెమినార్‌లో ప్రస్తావించారు. గిరిజన ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడం, విద్యా, వైద్య సేవలు మరింత చేరువ కావడం, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వంటి అంశాల ప్రాధాన్యతను వివరించారు.

గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలైతే స్థానిక ప్రజలకు మెరుగైన జీవన అవకాశాలు లభిస్తాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరడంతో పాటు, ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించడం ద్వారా అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరువయ్యే అవకాశం ఉంటుంది.పారిశ్రామిక పెట్టుబడులతో ప్రాంతీయ అభివృద్ధి పారిశ్రామిక పెట్టుబడులు, కొత్త పరిశ్రమల ఏర్పాటు, స్థానికంగా ఉపాధి అవకాశాల కల్పన కూడా ప్రాంతీయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి. పరిశ్రమలు అభివృద్ధి చెందడం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంటుంది. స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడం అవసరం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రాంతాలకు అనుగుణంగా పారిశ్రామిక, వ్యాపార అవకాశాలను విస్తరించడం ద్వారా స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు ఊతం లభించవచ్చు. పెట్టుబడులను ఆకర్షించేందుకు అనుకూల



పరిస్థితులు కల్పించడం, పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ అందించడం వంటి చర్యలు ప్రాంతీయ పురోగతికి దోహదపడతాయి.ఈ అంశాల నేపథ్యంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ,వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పారిశ్రామి కవేత్తలు, వ్యాపార రంగ ప్రముఖులతో కలిసి పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధి, ఉపాధి అవకాశాలకు సంబంధించిన అంశాలపై చర్చించారు.గిరిజన **యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**

గిరిజన యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడం సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలపై యువతకు అవగాహన కల్పించడం, పోటీ పరీక్షలకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా యువత భవిష్యత్తుకు బాటలు వేయవచ్చు.గిరిజన ప్రాంతాల్లోని యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు పెరిగితే జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు తగ్గే అవకాశం ఉంటుంది. పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల మధ్య సమన్వయం పెంపొందించడం ద్వారా యువతకు మరిన్ని అవకాశాలు కల్పించవచ్చు.ఈ నేపథ్యంలో గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు సంబంధించిన అంశాలకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ప్రాధాన్యతనిస్తూ తన అభిప్రాయాలను వెల్లడించారు. విద్యతో పాటు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రావడం ద్వారా గిరిజన యువత ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని ఈ అంశం ప్రాధాన్యతను తెలియజేస్తుంది.

**వివిధ రంగాల ప్రముఖులతో అభిప్రాయాల మార్పిడి**

ఢిల్లీలో నిర్వహించిన ఈ సెమినార్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొనడంతో పలు రంగాలకు సంబంధించిన అంశాలపై అభిప్రాయాల మార్పిడికి అవకాశం ఏర్పడింది. అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడులు, యువతకు ఉపాధి కల్పన, సామాజిక సంక్షేమం వంటి అంశాలను వివిధ కోణాల్లో చర్చించేందుకు ఈ వేదిక ఉపయోగపడింది. అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ,ఈ సెమినార్‌లో పాల్గొని గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పారిశ్రామిక పెట్టుబడులు, గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

# గురుకులంలో కొమరం భీమ్ జయంతి

**దమ్మపేట, అక్టోబర్ 22 (మనం న్యూస్) :**

సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల మందలపల్లి నందు అమరవీరులు కొమరం భీమ్ జయంతి, నిరంతరం పేద ప్రజల పక్షాన నిలిచిన ఐఏఎస్ ఎస్సార్ శంకరన్ జయంతిని కళాశాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ కన్నె కంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అక్టోబర్ 22 1901 సం" కొమరం భీమ్ జిల్లా సంకేపల్లి గ్రామంలో జన్మించిన ఈ మహానుభావుడు జన్మదినం జరుపుకోవడం 126"సంవత్సరాల ఆయన చేసిన సేవలు స్మరించుకోవడం జరిగింది.జల్,,జింగిల్,, జామిన్,,గిరిజనుల మైన మేమే పరిపాలించుకోవాలి నైజాం నవాబ్ వ్యతిరేకంగా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఆదివాసి హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప వీరుడని ఆయనను కుట్ర పూరితంగా చంపేయడం జరిగింది. ఎస్సార్ శంకరన్ 1934 అక్టోబర్ 22న జన్మించిన 1957లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఐఏఎస్ సెలెక్ట్ అయ్యి 1992లో పనిచేశారు.1970లో బొగ్గు గానుల కీలకపాత్ర పోషించారు. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఎస్సి ల అభివృద్ధికి దోహదం చేస్తుందని అవి స్థాపన చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చీఫ్ సెక్రటరీగా పనిచేసి ఆ రాష్ట్ర లో శంకరన్ ప్రతి ఇంట్లో ఫోటో ఉంటుంది. ప్రజలకు సేవ చేయటంలో అలసత్వం స్వార్థం వస్తుందని పెండ్లి చేసుకోకుండా ఉన్నారు. నిస్వార్థ జీవి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ రూపకర్తగా నిరుపేదల ఆశాజ్యోతి గా నిలిచారని కొని ఆడారు. ఎస్సార్ శంకరన్ చిత్రపటానికి కష్టజీవి చింతల చెరువు వెంకటరావు, పూలమాల వేసి నివాళులర్పించారు.కొమరం భీమ్ విగ్రహానికి డా. మదన్ లాల్ నాయక్,పూలమాల వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.ఉషా రత్నం, ప్రవీణ్ కుమార్, ధర్మారావు,ప్రవీణ్ కుమార్, రమణయ్య, మన్మధరావు, చింతల చెరువు రాము, రవికుమార్, సాంబశివరావు, గోయమ్మ ,చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.






# అశ్వారావుపేట

**అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి**

## అల్లిగుంపులో తెలంగాణ రక్షణసేన మేనిఫెస్టోపై ప్రచారం

**దమ్మపేట, అక్టోబర్ 22:(మనం న్యూస్ ) :** అశ్వారావుపేట నియోజకవర్గంలో తెలంగాణ రక్షణసేన మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ సోడెం వెంకట్, ఆధ్వర్యంలో ములకలపల్లి మండలంలోని అల్లిగుంపులో గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సోడెం వెంకట్ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం వంటి అంశాలతో పాటు మేనిఫెస్టోలోని భూలక్ష్మి పథకం గురించి ప్రజలకు వివరించారు.భూలక్ష్మి పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలతో పాటు మేనిఫెస్టోలోని పంచజన్య పథకాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటూ, వాటికి అనుగుణంగా మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు.ప్రతి కుటుంబానికి మేనిఫెస్టోలోని అంశాలు చేరేలా గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నామని సోడెం వెంకట్ తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి అభిప్రాయాలను స్వీకరిస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.



## బలరాజుగూడెంలో తెలంగాణ రక్షణసేన మేనిఫెస్టోపై ప్రచారం

**దమ్మపేట, అక్టోబర్ 22(మనం న్యూస్ ) :**అశ్వారావుపేట నియోజకవర్గంలో తెలంగాణ రక్షణసేన మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ సోడెం వెంకట్, ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలోని బలరాజుగూడెంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సోడెం వెంకట్ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం వంటి అంశాలతో పాటు మేనిఫెస్టోలోని భూలక్ష్మి పథకం గురించి ప్రజలకు వివరించారు.భూలక్ష్మి పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలతో పాటు మేనిఫెస్టోలోని పంచజన్య పథకాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటూ, వాటికి అనుగుణంగా మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు.ప్రతి కుటుంబానికి మేనిఫెస్టోలోని అంశాలు చేరేలా గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నామని సోడెం వెంకట్ తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి అభిప్రాయాలను స్వీకరిస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.



## పలు కార్యక్రమాలలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు సోయం

**దమ్మపేట, అక్టోబర్ 22(మనం న్యూస్)** : దమ్మపేట మండలం మొశీడివ్రరే గ్రామంలో చాట్ల శేఖర్– నాగమణి దంపతుల కుమార్తే చి "సంధ్య "పరిశుద్ధ వివాహం కి హజారు అయ్యి నూతన వధువును ఆశీర్వధిశీచిన శుభాకాంక్షలు తెలియజేసినారు.దమ్మపేట ఎంపీడీవో కార్యాలయం పక్కాన ఆదివాసి హక్కుల పోరాట యోధుడు కోమరం భీమ్ జయంతి కార్యక్రమంలో పాల్గోని విగ్రహానికి పుష్పాంజలి ఘటించి అనంతరం కోమరం భీమ్ పోరాటశీ జల్– జశీగిల్– జమీన్ నినాదంతో నిజాం నిరంకుశత్వ పాలన కి వ్యతిరేకశీగా యుద్ధభూమిలో అసువులు భాసి అమరుడు అయ్యాడు అని వారి పోరాటంని గుర్తు చెసారు అప్పారావుపేటలో భోగి లక్ష్మి నారాయణ దశాదినకర్మలలో పాల్గొని చిత్రపటానికీ పుష్పాంజలి ఘటిశీచిన బిఆర్ఎస్.పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం ఈ కార్యక్రమంలో పాకనాటి శ్రీను ఎలికే.శ్రీను,కోటేశ్వరరావు,కుసిని వీరయ్య,పెద్ద నగేష్,కారం చలమరావు,ఎమరపు ముత్యాలరావు, యర్రాశీశట్టి భాస్కరరావు,సోయం నరసింహ రావు,చాట్ల వెంకటేశ్వరరావు ఆదివాసి నాయకులు తంబల్ల రవి ,సోయం వెంకన్నబాబు,వాడే వీరస్వామి పాల్గొన్నారు.



మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## జర్నలిస్టు ముసుగులో బెదిరింపులు..

**- రూ.25 వేలు డిమాండ్ చేసిన ముగ్గురు వ్యక్తులు**
**- పోలీస్ స్టేషన్‌కు తరలింపు**

**భద్రాచలం, అక్టోబర్ 22( మనం న్యూస్):** భద్రాచలం పట్టణంలో జర్నలిస్టులమంటూ దౌర్జన్యానికి దిగి, ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుని నగదు డిమాండ్ చేసిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.ప్రజాజ్యోతి పత్రిక భద్రాచలం ఆర్సీ ఇంచార్జ్, స్థానిక చర్ల రోడ్డులో 'కిరణ్ ఫ్లెక్స్' నిర్వహిస్తున్న విజ్జిగిరి రాజా కిరణ్ తన సొంత స్థలంలో నూతన గృహ నిర్మాణ పనులు చేపడుతున్నారు. గురువారం ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు నిర్మాణ స్థలానికి చేరుకుని, అక్కడ పనిచేస్తున్న కార్మికులను బెదిరించి పనులను అడ్డుకున్నారు. వెంటనే నిర్మాణం నిలిపివేయాలని హెచ్చరించారు. దీంతో భయపడిన కార్మికులు.. యజమానితో మాట్లాడుకోవాలని సూచించడంతో, ఆ ముగ్గురు వ్యక్తులు రాజా కిరణ్ షాపు వద్దకు వచ్చారు.వారు ఎవరో తెలియకపోవడంతో రాజా కిరణ్ ఆరా తీయగా,తాము స్థానిక జర్నలిస్టులమని చెప్పుకుంటూ దురుసుగా ప్రవర్తించారు. అనుమతులు ఉన్నాయా అంటూ ప్రశ్నిస్తూ, ఇంటి నిర్మాణం సజావుగా సాగాలంటే తమకు రూ. 25,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుడు వెంటనే అప్రమత్తమై స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, బెదిరింపులకు పాల్పడిన ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకుని భద్రాచలం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.జర్నలిస్టుల ముసుగులో బెదిరింపులకు పాల్పడి నగదు డిమాండ్ చేసిన సదరు వ్యక్తుల వివరాలను పూర్తిగా రాబట్టి, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు రాజా కిరణ్ స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.





## సిఐటియు రాష్ట్ర సదస్సు జయప్రదం కోరుతూ డాక్టర్‌కు వినతిపత్రం అందజేత

**గుండాల,అక్టోబర్ 22(మనం న్యూస్):** గుండాల పీహెచ్ సి డాక్టర్ ని కలిసి 25 26 రాష్ట్ర సదస్సు విజయవంతానికి వెళు న్నట్టుగా సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది ఇట్టి రాష్ట్ర సదస్సు ముఖ్య ఉద్దేశం పాత కార్మిక చట్టాలను పునర్ధరించాలని 45 ఎల్ఐసి ప్రకారం కార్మిక చట్టాల పరిధిలో ఆశా వర్కర్స్ ను తేవాలి. స్థిర కనీస వేతనం రూపాయలు 42 వేల నిర్ణయించాలి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలి .కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టో ఇచ్చిన హామీలు అమలు చేయాలి రెండవ పి ఆర్ సి లో ఆశా వర్కర్లకు 30 వేల కనీస వేతనం నిర్ణయించాలి. ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించి టు 2 డి ఏ లు ఆశ వర్కర్లకు వర్తింప చేయాలని పలు సమస్యలు పరిష్కారం కొరకు మహాసభనకు వెళ్ళటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గుండాల కన్వీనర్ వజ్జ సుశీల, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తోలేం గోపి,సిఐటియు కార్యకర్తలు పూణెం సరోజ,ఈసం సత్య అక్క,ఈసం అనసూయ,లక్ష్మి, నరసమ్మ,ఇరుప కన్నయ్య,కుంజ సారయ్య పాల్గొన్నారు.



# ఆదివాసీలది త్యాగాల, గాయాల చరిత్ర

**మంత్రి ధనసరి సీతక్క**
**కొమరం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**
**వేలాది మందితో భారీ ర్యాలీ**
**అలరించిన కొమ్ము డోలు ఆదివాసి నృత్యాలు**









**దుమ్ముగూడెం అక్టోబర్ 22 (మనం న్యూస్):** దుమ్ముగూడెం మండల ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో ములకపాడు కుమ్రం భీమ్ జంక్షన్లో కుమ్రం భీమ్ విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం వేలాదిమంది ఆదివాసీల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, మాత శిశు సంరక్షణ శాఖ మంత్రి దనసరి సీతక్క చేతుల మీదుగా ఆదివాసీల ఆరాధ్య దైవం, పోరాట యోధుడు కుమ్రం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమ్ము నృత్య బృందం తలకు వేసుకునే కొమ్ములను మంత్రి సీతక్కతలకు వేయగా కొద్దిసేపు ఆ వేశ ధారణలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రక్కనే ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కూడా మంత్రి సీతక్క పూలమాల వేశారు. ముందుగా ఈ కార్యక్రమం ప్రారంభ సూచికంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ పర్సిక. తులసమ్మ, లక్ష్మీనగరం గ్రామపంచాయతీ సర్పంచ్ సరియం.రాజమ్మ, భూటారి నాగమణి లు సీఈవో నాగలక్ష్మి లతో కలిసి మంత్రి సీతక్క జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి జెండా ను ఆదివాసి సంక్షేమ పరిషత్తు వ్యవస్థాపకులు సోంది. వీరయ్య ఆవిష్కరించారు. దీనికి ముందు మండల కేంద్రం లక్ష్మీనగరం ఎస్బిఐ సెంటర్ నుండి వేలాదిమంది ఆదివాసీలతో కుమ్రం భీమ్ జంక్షన్ వరకు జరిగిన ర్యాలీలో మంత్రి సీతక్క స్వయంగా పాల్గొని నడిచారు. ఈ సందర్భంగా విల్లుని ఎక్కు పెట్టి మంత్రి ర్యాలీలో పాల్గొన్న ఆదివాసీ ప్రజలను ఉత్తేజపరిచారు. ఈ ర్యాలీలో జై ఆదివాసి జై జై ఆదివాసి జై కొమరం భీమ్ నినాదాలతో ఆ ప్రాంతమంతా మారు మోగింది. ఆదివాసి సంప్రదాయ నృత్యాలు విల్లంబులు డోలు కొయ్యలు ఆదివాసి వేషధారణరనలతో ఆదివాసీలు పాల్గొనగా ఈ ర్యాలీలో కొమ్ము డోలి నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ములకపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మైదానంలో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభకు ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక కన్వీనర్ కుంజా. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ. ఆనాడు ఆదివాసి ప్రాంతంలో కోయ రాజ్యం గోండ్వానా రాజ్యాలను సమ్మక్క సారక్కలు పరిపాలించాలని సమ్మక్క సారమ్మలను కాకతీయులు చంపించారని చరిత్ర చెబుతుండగా కాకతీయులు దేవుళ్ళు కాలేదని జాతి కోసం నిలబడ్డ సమ్మక్క సారక్కలే నేడు ఆదివాసీల ఆరాధ్య దైవాలుగా కీర్తించ బడుతున్నారని అన్నారు. ఆదివాసీ హక్కుల కోసం బిర్సా ముండా, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ప్రాణాలర్పించారని గుర్తు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కుల మేరకే నేడు ఆదివాసులకు కొన్ని హక్కులు కల్పించబడ్డాయని ఇందిరమ్మ రాజ్యంలో ఐటిడిఏలు నిర్మించబడ్డాయని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఇంకా పేదరికం దాపురించే ఉందని అన్నారు . 1/70 చట్టంపై గిరిజనేత్రుడైన వియ్యాల జనార్దన్ రావు ములుగు నియోజకవర్గం పరిశోధన చేసి ఆదివాసులు భూములు ఎలా కాపాడుకోవాలి అన్న విషయాలపై సూచనలు సలహాలు చేశారని గుర్తు చేశారు. ఆనాడు కమ్యూనిస్టు విప్లవ పోరాటాలలోనైనా నేడు అధికారంలో ఉన్న రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడడం కోసం, పేదలకు సంక్షేమం అందించాలని లక్ష్యంతో తాను పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ దేశానికి అసలు యజమాని ఆదివాసులే అని రాహుల్ గాంధీ పదేపదే పలు సభలలో చెప్పారని మంత్రి గుర్తు చేశారు. మహిళలకు అండగా ఉంటున్నామని ఈ మూడేళ్లలో మహిళా సంఘాల ద్వారా 73 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందించినట్లు తెలిపారు. రామాయణ చరిత్రలో కూడా ఈ ప్రాంతానికి వచ్చిన వారిని ఆదివాసీలు ఆదరించే ప్రేమతో చూసుకున్నారని చరిత్ర పుస్తకాలలో మాత్రం ఆదివాసి బిడ్డలను రాక్షసులుగా చిత్రీకరించి రాశారని తాటకి, సూర్పనక లు అంటూ ఆదివాసీ మహిళలను రాక్షసులుగా చిత్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కులను కాపాడుకుందాం అని ఆదివారం సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందిద్దామని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని ఆమె తెలిపారు.

### నన్ను క్షమించండి నేను కోయ భాష నేర్చుకొని మాట్లాడుతా

కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది మాజీ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు తన ప్రసంగంలో మాట్లాడుతూ సీతక్క నీకు కోయ భాష వచ్చా అని కోయ భాషలు మాట్లాడుతూ అడిగారు. దానికి సమాధానంగా నాకు రాదు అని మంత్రి సీతక్క తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ నన్ను క్షమించండి నేను పుట్టిన ప్రాంతంలో కోయ భాష వాడుకలో లేదని అందువల్ల తనకు కోయ భాష మాట్లాడడం రాదని తాను తప్పకుండా కోయ భాషను నేర్చుకుంటానని రానున్న రోజులలో ఈ ప్రాంతాలలో జరిగే కార్యక్రమాలలో తప్పకుండా మాట్లాడతానని సభాముఖంగా తెలిపారు.

### మంత్రి సీతక్కకు వినతి పత్రాలు సమర్పించిన ప్రజలు

కుమ్రం భీం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్కకు దుమ్ముగూడెం మండలానికి చెందిన పలువురు పలు వినతి పత్రాలు అందజేశారు. గిరిజన భవన నిర్మాణానికి తలం కేటాయించాలని ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయగా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించమని అధికారులు ఆదేశిస్తానని హామీ ఇచ్చారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రగలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించాలని నాయకులు వినతి పత్రం అందజేయగా, ఇందిరమ్మ ఇండ్ల కోసం, పెన్షన్ల కోసం , రహదారి సమస్య, తదితర సమస్యలపై మంత్రికి ఈ సందర్భంగా ఉన్నత పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమెకు మెమొంటాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చందా లింగయ్య, భద్రాచలం మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మీడియా బాబురావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీఈవో నాగలక్ష్మి , సోంది వీరయ్య, ఐక్య కార్యాచరణ వేదిక నాయకులు కొమరం దామోదర్ రావు, సోయం కామరాజు,ముర్రం వీరభద్రం, ఏ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు జయ బాబు, భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, సరియం. కోటేశ్వరరావు తెల్లం హరికృష్ణ, కనికి రాముడు, వర్ష ముద్ద రాజు, సర్పంచుల సంఘం అధ్యక్షులు మట్ట వెంకటేశ్వరరావు, సర్పంచులు కుర్సం, రవి, పొడియం సుబ్బారావు, వాగే ఖాదర్ బాబు, సరియశీ. ధనలక్ష్మి, తునికి కామేష్, సోడి తిరుపతిరావు, సోంది మల్లు దొర కారం పుల్లయ్య, భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ యంతి



**చర్ల, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీమ్ జయంతి బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ లోని కొమరం భీం విగ్రహానికి బిఆర్ఎస్ ఆదివాసీ నాయకులు పలక రమేష్, దుబ్బ సమ్మయ్య, యామల వెంకటేశ్వరావు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ ఆదివాసీల ఆత్మగౌరవం కోసం, హక్కుల సాధన కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శమని మా గూడెంలో మా రాజ్యం అంటూ భీమ్ చేసిన నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేసీఆర్ 3146 గూడేలను, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి వారి స్వయం పాలన కలను నిజం చేశారన్నారు. ఆ మహనీయుడిని గౌరవిస్తూ కొమరం భీమ్ పేరుతో కొత్త జిల్లాను ఏర్పాటు చేసారని, హైదరాబాద్ బంజారాహిల్స్‌లో కొమురం భీమ్ ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించడంతో పాటు, వారి జయంతిని అధికారికంగా నిర్వహించి భావితరాలకు ఆయన పోరాట స్ఫూర్తిని అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పంజా రాజు, కాకి అనిల్, కొంబత్తిన రాము, గోరింట్ల వెంకటేశ్వర రావు, ఆంబోజీ సతీష్, తడికల బుల్లెబ్బాయి, కనుకు భద్రం, అలవాల కృష్ణ, గాధంశెట్టి కిషోర్, పాసిగంటి సంతోష్, కొంగూరి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ శయసాధన కోసం కృషి చేద్దాం

## – తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి



**చర్ల, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** స్వాతంత్ర్య సమరయోధులు, ఆదివాసీల హక్కుల ప్రదాత కొమరం భీం ఆశయ సాదన కొరకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని తుడుందెబ్బ మండల. అధ్యక్షుడు పూనెం రవికిరణ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కార్యక్రమం వద్ద కోమరం భీమ్ జయంతి వేడుకలు తుడుందెబ్బ ఆద్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ నాయకులు కోమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రవికిరణ్ మాట్లాడుతూ ఆదివాసీ సమాజం నేడు ఇలా జీవిస్తున్నామంటే కొమరం భీమ్ పోరాటమే కారణమని పేర్కొన్నారు. ఆయన ద్వారానే ఆదివాసి సమాజానికి గుర్తింపు, హక్కులు వచ్చాయని యువత గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్న అధికారులపై తుడుం దెబ్బ పోరాటం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఏజెన్సీలో ఆదివాసీలకు పూర్తి హక్కులు ఉన్నప్పటికీ హక్కుల్ని కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రాంతాన్ని తాము రక్షించుకోవడానికి చేస్తున్న ఉద్యమం ఎన్నటికీ ఆగదని స్పష్టం చేశారు. కార్యక్రమం లో తుడుందెబ్బ సీనియర్ నాయకులు తాటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కోరం బిక్షపతి, ఉపాధ్యక్షులు తుర్రం ఆదినారాయణ, పురిటి ప్రశాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కలం శ్రీనివాస్, కోశాధికారి సోడి రవీంద్ర, సహాయ కార్యదర్శి తాటి శ్రీను, కార్యదర్శి మిడియం కృష్ణ, పూనెం రాంబాబు, వాడ శ్రీను, ఆర్గనైజేషన్ సెక్రటరీ సరేం హరిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

## – చర్ల, దుమ్ముగూడెం శాశ్వత కరువు మండలాలుగా ప్రకటించాలి
## – సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు

**చర్ల, అక్టోబర్ 22 (మనం న్యూస్)** ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ను కరువు ప్రాంతంగా ప్రకటించాలని, పూర్తి ఏజెన్సీ మండలాలయిన చర్ల, దుమ్ముగూడెం లను శాశ్వత కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునురి మధు డిమాండ్ చేసారు. గురువారం చర్లలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 70% తక్కువ వర్షపాతం నమోదయినందున అనేక ప్రాంతాలలో పంటలు సాగుచేపట్టలేదని, సాగుచేసిన పంటలు కూడా పండే పరిస్థితి లేదన్నారు. సాగుచేసిన పంటలకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో నీరు అందక ఎండిపోతున్నాయని అన్నారు. కరువు ప్రాంతంలో పనులు లేక ఇబ్బంది పడుతున్న ఆదివాసీల శ్రమను గుర్తించకుండా వారి పేరు మీద సొసైటీలు చేయించుకొని ఇసుక అక్రమ దందా నిర్వహిస్తున్న గిరిజనేరులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం ఇక్కడ ఆదివాసీలు సాగుచేస్తున్న భూమిపై హక్కులు వారివేనన్నారు. పోడుసాగుదారులపై అటవీశాఖ అధికారులు అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేయడం మానుకోవాలని హితవుపలికారు. సీతారామ ప్రాజెక్ట్ సాగునీరు మొదటి డివిఆర్ నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి ఎకరాకు అందించాలని అనేకసార్లు మంత్రులు, అధికారులను కోరినా ఫలితం లేదని వెల్లడించారు. దీని ఫలితంగానే నేడు తాగునీరు, సాగునీరు కరువైందని అన్నారు. గోదావరి నది ఆనుకొని ప్రవహిస్తున్నా పంటలు పండగ, తాగడం నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడే దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం తక్షణమే సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన చేపడతామని వెల్లడించారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్, మండల కార్యదర్శి సంతపురి సురేష్, దుమ్ముగూడెం మండల కార్యదర్శి జోగారావు, నాయకులు గొంది మూయన్న, మట్ల నరసింహారావు, చిలకమ్మ, జానకి, రామకృష్ణ, ప్రసాద్, కొండ స్వామి, అబ్బురం, సోనూ తదితరులు పాల్గొన్నారు.




మనం



# చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

# సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయండి

## – మంత్రి సీతక్కకు సర్పంచ్ వినతి



**చర్ల, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** మండలంలోని దండుపేట గ్రామం వద్దగల తాలిపేరు హైలెవల్ వంతెన వద్ద నుండి మండల కేంద్రం చర్ల శివారు వరకు ఆరు కిలోమీటర్ల మేర సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని కేశవాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కాపుల శారద గురువారం దుమ్ముగూడెం మండల పర్యటనకు వచ్చి రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకు అందచేసిన వినతిపత్రంలో కోరారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తే మండలంతో పాటు కేశవాపురం, చర్ల పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. మండల ప్రజల చిరకాల వాంచను తీర్చాలని కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కొరకు తన శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు.

# మిత్రుని కుమార్తె చదువులకు ఆర్థిక సాయం



**చర్ల, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** అనారోగ్యంతో మృతిచెందిన బాల్య మిత్రుని కుమార్తె ఉన్నత చదువులకు మిత్రులు ఆర్థిక సహాయం అందచేసి దాతృత్వం చాటుకున్నారు. చర్ల మండలం మొగళ్లపల్లి గ్రామానికి చెందిన చింతూరి మహాలక్ష్మి నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుమార్తె చదువులకు ఆటంకం కలిగే పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న 1989–90 లో 10 వ తరగతి చదివిన లక్ష్మి నారాయణ బాల్యమిత్రులంతా కలిసి బిఫాంసి మూడో సంవత్సరం చదువుతున్న కుమార్తె చదువులకు ఆటకం కలగకుండా ఆర్థిక సహాయం అందించాలని సంకల్పించారు. వెంటనే స్నేహితులంతా కలిసి రూ. 70 వేల నగదును సమీకరించారు. ఈ నగదును గురువారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత ప్రదానోపాద్యాయులు బివిఎస్ఎల్ నరసింహారావు, సీనియర్ కళాకారులు చింతూరి వెంకట్రావు చేతుల మీదుగా స్నేహితుడి కుటుంబానికి అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య మిత్రుల సంకల్పం ఎంతో గొప్పదని, విద్యార్థిని చదువులకు ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమావేశంలో మార్పు తెస్తుందని, ఇతరులు కూడా పేద విద్యార్థుల చదువులకు సహకరించి వారి ఉన్నతిలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎదారి కార్యక్రమంలో బాల్యమిత్రులు కొత్తపల్లి రామాంజనేయులు, రెడ్డి శ్రీనివాసరావు, గణపతి, సిహెచ్ మధు, పానుగంటి శ్రీను, వేములపల్లి ప్రవీణ్ బాబు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, గోసుల నరసింహారావు, కుర్ల రాము, మైప వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని రైతు మృతి



**చర్ల, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** మండలంలోని చర్ల – వెంకటాపురం మార్గంలోని తాల్లూరివాగు సమీపంలోని ప్రదాన రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడం గిరిజన రైతు మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చీమలపాడు గ్రామానికి చెందిన రైతు ఎల్లబోయిన కామరాజు (50) తన చేనులోని పత్తిని తీసేందుకు సంచుల కొరకు బుదవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై చర్లకు వచ్చాడు. సంచులను కొనుగోలు చేసిన అనంతరం స్వగ్రామం తిరిగి వెలుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని రహదారి పక్కనగల కాల్వలో పడి మృతిచెందాడు. కాల్వలో ఏపుగా గడ్డి పెరగడంతో ప్రమాదాన్ని ఎవరూ గమనించలేదు. కాల్వలో గురువారం ఉదయం మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు సమాచారాన్ని పోలీసులకు అందచేసారు. దీంతో సిఐ రాజువర్మ, ఎస్ ఐ నర్సిరెడ్డిలు మృతదేహాన్ని గుర్తించి పోస్ట్ మార్టం నిమిత్తం సామాజిక ఆరోగ్య కేంద్రంకు తరలించగా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సాయివర్దన్ పోస్ట్ మార్టం నిర్వహించారు. కామరాజు మృతిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రమాద సమయంలో ఈ మార్గంలో ఆర్టీసి బస్, ట్రాక్టర్, ద్విచక్ర వాహనాలు ప్రయాణించినట్లు గుర్తించిన పోలీసులు ఈదిశగా దర్యాప్తును ముమ్మరం చేసారు. ప్రమాదం ప్రాంతం వద్ద క్లూస్ సేకరించారు.

మనం



# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి

## మద్రాస్ తండాలో 'తండా నిద్ర' కార్యక్రమ పోస్టర్ల ఆవిష్కరణ



**టేకులపల్లి,అక్టోబర్ 22(మనం న్యూస్):** టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామం లో ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న తండా నిద్ర కార్యక్రమ పోస్టర్లను జిల్లా అధ్యక్షులు పాపావత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ పోస్టర్లను సేవాలాల్ సేన రైతు సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్,జిల్లా అధ్యక్షులు మాలోత్ శివ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన నాయకులు మాట్లాడుతూ, గిరిజన తండాల్లో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, గిరిజనుల హక్కులు, సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడం, తండాల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. తండా నిద్ర'కార్యక్రమం ద్వారా తండాల్లోని ప్రజలతో నేరుగా మమేకమై,వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సేవాలాల్ సేన నాయకులు, కార్యకర్తలు,గిరిజన సంఘాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సేన జిల్లా అధ్యక్షుడు రాందాస్ నాయక్,రైతు సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్,జిల్లా అధ్యక్షులు శివ నాయక్,గణేష్ మహారాజ్ స్వామి, రమేష్ నాయక్, లాల్ సింగ్ నాయక్, దాసు నాయక్, మంగిత్య నాయక్, కోటి,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్‌కు నివాళులు అర్పించిన టీఎస్ ఏటీఎఫ్

**ఇల్లందు, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** కొమరం భీం 125వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఇల్లందు మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో నీ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ,టీఎస్ ఏటీఎఫ్, ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీఎస్ ఏటీఎఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కుర్సం అంజయ్య, మాట్లాడుతూ కొమరం భీమ్ జయంతిని, వర్ధంతిని, పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు కొమరం భీం స్ఫూర్తితో జల్, జంగిల్, జమీన్ నినాదంతో 5వ షెడ్యూల్డు ఏరియా హక్కుల అమలు కోసం ఐక్యంగా



ఉద్యమించాలనిపిలుపునిచ్చారు. కొమరం భీం ఆదివాసులలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించి భూమి, అడవి, నీరు పై ఆదివాసులకు హక్కులు కావాలని నిజాం నవాబుల పాలనకు వ్యతిరేఖంగా పోరాడిన గొప్ప పోరాట యోధుడు కొమరం భీం అని కొనియాడారు. ఏజన్సీ ప్రాంతంలోని ఖనిజ సంపద, నీళ్ళు, భూముల్ని తెలంగాణ పాలకులు మైదాన ప్రాంత వాసులకు దోచిపెట్టడం మానుకోవాలని అన్నారు. గోదావరి జలాలను ఏజన్సీ జిల్లాల రైతులకు సాగు నీరు అందించకుండా మైదన ప్రాంతాలకుతరలించుకుపోతున్నారని అన్నారు. ఏజెన్సీలో ఖనిజ సంపద కలిగిన ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పి ఏజన్సీ ఆదివాసీ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఏజెన్సీలో ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు రక్షణ కల్పించాలని వారికి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఏటీఎఫ్, రాష్ట్ర కార్యదర్శి చాపల రమేష్ బాబు, జిల్లా కార్యదర్శులు పాయం రమేష్, మోకాళ్ల కృష్ణార్జున రావు, ఇల్లందు మండల అధ్యక్షులు కొడెంకృష్ణయ్య,ఉపాధ్యాయులు పూనెం కృష్ణ, సూర్నపాక స్వరూప, ఎట్టి సుధీర్, సరియం జ్యోతి, కొడెం వసంత, కోర్సా రాజేష్, కొమరం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలలుగా వాటర్ పంపు లీకేజీ..

## మున్సిపల్ అధికారులకు పట్టింపు లేదు?

- ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందనేది?
- నీటి వృధాను అరికట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలి: టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ



**ఇల్లందు, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** ఇల్లెందుమున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు సాహితి, కాలేజీకి వెళ్లే మార్గంలో వాటర్ పంపు గత రెండు నెలలుగా లీకవుతున్నా సంబంధిత అధికారులుపట్టించుకోకపోవడంపై తెలుగుదేశం పార్టీ ఇల్లెందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన తాగునీటిని పొదుపుగా వినియోగించాల్సిన సమయంలో, వాటర్ పంపు నుంచి నీరు వృథాగా పోతున్నా అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. ఈ సమస్యపై స్థానికులు పలుమార్లు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కారం చూపకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం ప్రజల ఇబ్బందులనుపట్టించుకోకపోవడమేనన్నారు. ఒక చిన్న లీకేజీని సరిచేయడానికి కూడా నెలల సమయం పడితే ప్రజలకు మున్సిపల్ పాలనపై నమ్మకం ఎలా కలుగుతుందని ప్రశ్నించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు.ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగినా స్పందించకపోవడం సరైన పద్ధతి కాదని ముద్రగడ వంశీ అన్నారు. రెండు నెలలుగా కొనసాగుతున్న లీకేజీ కారణంగా విలువైన నీరు వృథా అవుతున్నా సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నారని నిలదీశారు. ప్రజల నుంచి ఫిర్యాదులు అందినప్పుడు వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి 15వ వార్డులో సాహితి కాలేజీకి వెళ్లే మార్గంలోని వాటర్ పంపు లీకేజీని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించి నీటి వృథాను నివారించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలుతీసుకోవాలని ముద్రగడ వంశీ కోరారు. ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినా పరిష్కారం లభించకపోవడంపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనంపై చర్యలు తీసుకోవాలి

- ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్ పై కేసు నమోదు చేయాలని టేకులపల్లి పోలీసులకు ఫిర్యాదు
- బీజేపీ జిల్లా కార్యదర్శి బోడ పుణ్య నాయక్



**టేకులపల్లి,అక్టోబర్ 22(మనం న్యూస్):** దసరా పండుగ సందర్భంగా కొత్తగూడెంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిమను రావణాసురుడితో పోలుస్తూ దహనం చేశారనే ఆరోపణలపై ఎన్ ఎస్ యు ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సురేష్ నాయక్‌తో పాటు సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు టేకులపల్లి మండల అధ్యక్షుడు తేజావత్ శంబు నాయక్,జిల్లా కార్యదర్శి బోడా పుణ్య నాయక్ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్సై తిరుపతి కు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ,దేశ ప్రధాని నరేంద్ర మోదీని రావణాసురుడితో పోలుస్తూ ప్రతిమను దహనం చేయడం కోట్లాది మంది హిందువుల మనోభావాలను కించపరిచే చర్యగా తాము భావిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉన్నప్పటికీ, ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యలపై చట్టప్రకారం విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.రాజకీయ ప్రయోజనాల కోసం ఇలాంటి నిరసన కార్యక్రమాలు చేపట్టడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోడా పుణ్య నాయక్, గిరిజన మోర్చా జిల్లా నాయకులు రవి రాథోడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ తరావత్ బాలాజీ నాయక్,జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బోడా గంగానాయక్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బోడా నవీన్ నాయక్,మండల సీనియర్ నాయకులు చిక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమర వీరుల దినోత్సవం

## - ఆన్లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన



**టేకులపల్లి,అక్టోబర్ 22(మనం న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాల టేకులపల్లి నందు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం " సందర్భంగా వారి స్మృతిలో ఏర్పాటుచేసిన" ఆన్లైన్ ఓపెన్ హౌస్ "కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులు,కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆన్లైన్ ద్వారా పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసినటువంటి పోలీసు అధికారులను వారి సేవలను స్మరించుకుంటూ నివాళి అర్పించడం జరిగినది విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పోలీసు వారు ఉపయోగించే ఆయుధాల పథకాలు, పౌరులకు పోలీసు వారు చేసే సేవా కార్యక్రమాలను సవివరంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం పవన్ కుమార్, టేకులపల్లి ఎస్సై టి తిరుపతి,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బానోత్ బాబురావు, స్టూడెంట్ కౌన్సిలర్ ముంతాజ్ అలీ, అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి, శంకర్రావు, వేణుగోపాల్, శ్రీనివాసరావు, యాకూబ్,వరలక్ష్మి, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, సంజీవరెడ్డి, విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# మణుగూరు పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

**- పోలీసుల విధులు, బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన**
**- పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహణ**



**మణుగూరు, అక్టోబర్ 22(మనం న్యూస్):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ శ్రీ రోహిత్ రాజ్, ఐపీఎస్ గారి సూచనల మేరకు, మణుగూరు డీఎస్పీ శ్రీ వి. రవీంద్ర రెడ్డి గారి ఆధ్వర్యంలో మణుగూరు పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసుల విధులు, బాధ్యతలు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర గురించి వివరించారు. పోలీస్ శాఖలో వినియోగించే వివిధ పరికరాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి, వాటి వినియోగం, పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై అవగాహన పెంపొందించడంతో పాటు, పోలీసుల సేవలు, బాధ్యతలు, ప్రజల భద్రత కోసం వారు అందిస్తున్న సేవల గురించి తెలుసుకునే అవకాశం కల్పించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పోలీస్ శాఖపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడింది.

# మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ మహాధర్నా

**- రూ.75 కోట్ల అభివృద్ధి పనులను రద్దు చేసి పట్టణ అభివృద్ధిని అడ్డుకున్నారు**
**- ప్రజా సమస్యల పరిష్కారం కోసం మహాధర్నా - మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు**

**మణుగూరు, అక్టోబర్ 22(మనం న్యూస్):** పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నేడు మణుగూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకుడు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సుమారు రూ.75 కోట్ల నిధులతో తాగునీటి సౌకర్యాలు, సైడ్ డ్రైన్లు, మహనీయుల కాంస్య విగ్రహాలు, అంతర్గత రహదారులు, పార్కులు, పబ్లిక్ జిమ్‌లు, సెంట్రల్ లైటింగ్ తదితర పనులను చేపట్టినట్లు తెలిపారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే హయాంలో గతంలో మంజూరైన పనులు రద్దు కావడంతో పట్టణ అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. ప్రజల సౌకర్యార్థం మున్సిపాలిటీకి తీసుకువచ్చిన వైకుంఠ రథం నిరుపయోగంగా మారిందని, రోడ్లను శుభ్రం చేసే ఆధునిక యంత్రాలు సైతం వినియోగంలో లేకుండా పోయాయని ఆరోపించారు. ప్రజాధనంతో కొనుగోలు చేసిన వాహనాలు, యంత్రాలను సక్రమంగా నిర్వహించకపోవడంపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణంలోని సెంట్రల్ డివైడర్లపై నాటిన మొక్కల నిర్వహణను అధికారులు పట్టించుకోవడం లేదని, పెరిగిన మొక్కలు వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రధాన రహదారులపై బొగ్గు, ఇసుక లారీల రాకపోకలతో దుమ్ము విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం



లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని, మున్సిపల్ అధికారులను నిలదీసేందుకే మహాధర్నా నిర్వహిస్తున్నట్లు రేగా కాంతారావు తెలిపారు. మణుగూరు పట్టణ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు, యువతతో పాటు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కొమురం భీమ్ జయంతి వేడుకలు

**- ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహావీరుడు కొమురం భీమ్**
**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీరినాకి నవీన్**

**మణుగూరు, అక్టోబర్ 22(మనం న్యూస్):** మన్యం వీరుడు కొమురం భీమ్ జయంతి వేడుకలను మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరులోని అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న కొమురం భీమ్ కాంస్య విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిరునాకి నవీన్ మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహావీరుడు కొమురం భీమ్ అని కొనియాడారు. 'జల్, జంగల్, జమీన్' నినాదంతో ఆదివాసీలకు అడవిపై హక్కులు కల్పించాలనే లక్ష్యంతో తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దొబ్బల వెంకటప్పయ్య, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, సర్పంచులు కలబోయిన మాధవరావు, పూనెం రమేష్, కారం పూజిత, జగిడి ప్రసాద్, నియోజకవర్గ నాయకులు కాటిబోయిన నాగేశ్వరరావు, జీవీ, మండల నాయకులు కొమరం రామూర్తి, దొడ్డపనేని మధు, చప్పిడి సుబ్రమణ్యం, షేక్ యాకుబ్ అలీ, చింతల కృష్ణ, బొజ్జ త్రిమూర్తులు, బత్తుల శ్రీను, యువజన నాయకుడు కట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు.





మనం
జనం కోసం అక్షర యజ్ఞం.

# మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం - బూర్గంపాడు

# ఎంపీ బలరాం నాయక్, కుంట ఎమ్మెల్యే లఖ్మాను కలిసిన గురిజాల

**- పినపాక రాజకీయాలపై సుదీర్ఘ చర్చ**



**మణుగూరు, అక్టోబర్ 22(మనం న్యూస్):** జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురిజాల గోపి గురువారం మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఛత్తీస్ ఘడ్ మాజీమంత్రి, కుంట ఎమ్మెల్యే కవాసి లఖ్మా లను మర్యాదపూర్వకంగా కలిసారు. సారపాక ఐ టి సి విశ్రాంతి భవనంలో సుమారు గంటన్నర సేపు పినపాక రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముందుగా ఇద్దరిని కలిసిన గురిజాల శాలువాలతో సన్మానించారు. పినపాక నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ యొక్క పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ముచ్చటించారు. అంతే కాకుండా మున్ముందు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఏ విధంగా ప్రజల్లోకి వెళ్లాలనే అంశాలపై చర్చించారు.

# క్యాన్సర్ బాధితుడికి బీఆర్ఎస్ ఆర్థిక సాయం

**- వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3 వేల అందజేత**
**- రేగా కాంతారావు ఆదేశాలతో బాధిత కుటుంబానికి చేయూత**



**మణుగూరు, అక్టోబర్ 22(మనం న్యూస్):** పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మణుగూరు మండలం బొంబాయి కాలనీకి చెందిన క్యాన్సర్ బాధితుడు సత్యనారాయణకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు పద్దం శ్రీనివాస్ రూ. 3 వేల ఆర్థిక సాయం అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఈ సాయాన్ని అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మోస, మడి వీరన్న, సకిని బాబురావు, ఉప్పతల రామారావు, మండల యువజన అధ్యక్షుడు భోశెట్టి రవిప్రసాద్, యువజన నాయకులు జక్కం రంజిత్, సూర్యం, భాను తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని దిష్టిబొమ్మ దహనంపై ఫిర్యాదు



**అశ్వాపురం, అక్టోబర్ 22 ( మనం న్యూస్ ):** విజయదశమి పర్వదినాన ఎన్ ఎస్ యు ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, ఇతర కాంగ్రెస్ నాయకులు కొత్తగూడెంలో ప్రధాని నరేంద్ర మోదీని రావణాసురుడుతో పోల్చుతూ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, సిఎస్ జ్ఞానేష్ కుమార్ ఫొటోలతో దిష్టిబొమ్మ దహనంచేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజేష్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ ప్రధానిపై ఇలాంటి చర్యలు చేపట్టడం ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోడియం బాలరాజు, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కొల్లులింగారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు గోసుల రాములు గిరిజన మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు సున్నం సారయ్య, ఓబీసీ మోర్చా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాదె శ్రీకాంత్, మండల నాయకులు బండ్ల నాగేశ్వరరావు, కోలా భాస్కర్ పాల్గొన్నారు.

మనం



# పినపాక

మణుగూరు - అశ్వాపురం - పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు

## కొమురం భీమ్ పోరాట స్ఫూర్తితో ఆదివాసీ హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలి..

**- యువత, ఉద్యమ నాయకులు, ఉద్యోగులు ఆదివాసీ సమాజ భవిష్యత్తు కోసం బాధ్యతగా పనిచేయాలి**



**కరకగూడెం, అక్టోబర్ 22 (మనం న్యూస్):** ఆదివాసీ హక్కుల సాధనకు అమరవీరుడు కొమురం భీమ్ పోరాట స్ఫూర్తితో యువత, ఉద్యమ నాయకులు, ఉద్యోగులు ఐక్యంగా ముందుకు సాగాలని తుడుందెబ్బ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేబోయిన వెంకటనారాయణ పిలుపునిచ్చారు. ఆదివాసీ సమాజ భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో పనిచేయాలని అన్నారు.కొమురం భీమ్ జయంతి సందర్భంగా కరకగూడెం మండలం భట్టుపల్లి గ్రామంలోని ఆయన విగ్రహం వద్ద తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కలం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి వెంకటనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం పాలనలో ఆదివాసీలు ఎదుర్కొన్న భూముల ఆక్రమణలు, అటవీ ఆంక్షలు, అన్యాయపు పన్నులు, అధికారుల దోపిడీకి వ్యతిరేకంగా కొమురం భీమ్ పోరాటం చేశారని గుర్తుచేశారు. గోండు, కోయ తదితర ఆదివాసీ ప్రజలను సంఘటితం చేసి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. జోడేఘాట్ కేంద్రంగా సాగించిన ఆయన పోరాటం ఆదివాసీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన చాటిచెప్పిన "జల్--జంగల్--జమీన్" నినాదం నేటికీ ఆదివాసీ హక్కుల ఉద్యమాలకు స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు.

**ఆదివాసీ హక్కుల సాధనలో యువత పాత్ర కీలకం**

నేటి యువత కొమురం భీమ్ చరిత్రను తెలుసుకోవడంతోపాటు ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పెంచుకోవాలని వెంకటనారాయణ సూచించారు. సామాజిక మాధ్యమాల్లో సందేశాలు పెట్టడానికే పరిమితం కాకుండా గ్రామాల్లో ప్రజలను చైతన్యపరచాలని అన్నారు. భూముల ఆక్రమణలు, అటవీ హక్కుల సమస్యలు, చట్టాల అమలులో లోపాలను ఆధారాలతో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. విద్య, చట్టపరమైన అవగాహన, సామాజిక బాధ్యతతో ఆదివాసీ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**ఉద్యమ నాయకుల మధ్య ఐక్యత అవసరం**

ఆదివాసీ ఉద్యమ నాయకులు వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి జాతి ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆదివాసీ భూముల పరిరక్షణ, గిరిజన చట్టాల అమలు, విద్య, ఉద్యోగ అవకాశాలు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. నాయకుల మధ్య ఐక్యత ఉన్నప్పుడే ప్రజా సమస్యల పరిష్కారానికి బలమైన ఉద్యమాలు నిర్మించగలమని పేర్కొన్నారు.

**ఆదివాసీ ఉద్యోగులు సామాజిక బాధ్యతతో పనిచేయాలి**

ఆదివాసీ ఉద్యోగులు తమ విధులతోపాటు సమాజ అభివృద్ధిపైనా దృష్టి సారించాలని వెంకటనారాయణ కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన కుటుంబాలకు అందేలా సహకరించాలని, ప్రజలకు హక్కులు, చట్టాలు, పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు. తమ పరిధిలో చట్టబద్ధంగా చేయగలిగిన సహకారాన్ని అందిస్తూ ఆదివాసీల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.

**చట్టాల అమలుతోనే కొమురం భీమ్‌కు నిజమైన నివాళి**

ఐదవ షెడ్యూల్, పెసా చట్టం--1996, అటవీ హక్కుల చట్టం--2006, షెడ్యూల్ ఏరియాస్ భూమి బదిలీ నిబంధనలపై ఆదివాసీ ప్రజలకు అవగాహన కల్పించాలని వెంకటనారాయణ పిలుపునిచ్చారు. గ్రామసభలను బలోపేతం చేస్తూ ఆదివాసీ భూములు, అటవీ హక్కులు, సహజ వనరుల పరిరక్షణకు చట్టబద్ధమైన మార్గాల్లో కృషి చేయాలని అన్నారు.కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం మాత్రమే సరిపోదు. ఆయన పోరాడిన హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. యువతలో చైతన్యం, నాయకుల్లో ఐక్యత, ఉద్యోగుల్లో సామాజిక బాధ్యత కలిసినప్పుడే ఆదివాసీ సమాజ సమస్యల పరిష్కారానికి బలమైన పునాది ఏర్పడుతుంది" అని వెంకటనారాయణ పేర్కొన్నారు. భావితరాలకు భద్రమైన భవిష్యత్తును అందించేందుకు ఆదివాసీ సమాజమంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భట్టుపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తోలేం నాగేశ్వరరావు, తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కలం వేణుగోపాల్, ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక (జేఏసీ) కరకగూడెం మండల ప్రధాన కార్యదర్శి కలం సాంబమూర్తి, సామాజిక మాధ్యమాల కన్వీనర్ పోలేబోయిన సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## నేల ఆరోగ్య పరిరక్షణతోనే సుస్థిర వ్యవసాయం...

**- రైతులకు 'ఖేత్ బచావో అభియాన్'పై అధికారుల అవగాహన..**



**కరకగూడెం, అక్టోబర్ 22 (మనం న్యూస్):** నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, భూసారాన్ని పెంపొందిం ుకోవడం ద్వారా వ్యవసాయాన్ని దీర్ఘకాలికంగా లాభదాయకంగా మార్చుకోవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సహజ వనరుల సంరక్షణ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమంలో భాగంగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని అనంతారం, కరకగూడెం రైతు వేదికల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏడీఏ తాతారావు, ఏవో ఛత్రీ, ఏఈవోలు అనిల్, రామాదేవి హాజరై రైతులకు పలు వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం, సేంద్రియ ఎరువుల వినియోగం, పంటల మార్పిడి, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల అమలు తదితర అంశాలను వివరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నేల ఆరోగ్యమే వ్యవసాయానికి పునాది అని, భూసారాన్ని కాపాడుకుంటేనే పంటల దిగుబడులు, నాణ్యత మెరుగుపడతాయని పేర్కొన్నారు. రైతులు నేల స్వభావాన్ని తెలుసుకొని, అవసరానికి అనుగుణంగా ఎరువులను వినియోగించాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహిస్తూ, పంటల మార్పిడి వంటి పద్ధతులను పాటించడం ద్వారా నేల సారాన్ని దీర్ఘకాలం నిలబెట్టుకోవచ్చని తెలిపారు. రసాయన ఎరువులను విచక్షణారహితంగా వినియోగించకుండా, శాస్త్రీయ సూచనల మేరకు వ్యవసాయం చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమాలు అక్టోబర్ 22 నుంచి నవంబర్ 30 వరకు కొనసాగనున్నాయని, రైతులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని నేల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు.ఈ సదస్సుల్లో అనంతారం గ్రామ సర్పంచ్, పాయం కృష్ణవేణి,ఉప సర్పంచ్‌తో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు ముందే దళారుల కొర్రీలు...!

**- పెట్టుబడి పేరుతో రైతులపై ఒత్తిడి చేస్తున్న వ్యాపారులు**

**- ఎరువులు, పురుగుమందుల విక్రయాల్లో బిల్లులు, రసీదులు ఇవ్వడం లేదని ఆరోపణలు**

**- అశ్వినేపల్లి మల్లారంలో రైతుల ఐక్యతా సమావేశం**



**పినపాక, అక్టోబర్ 22 (మనం న్యూస్):** ధాన్యం కొనుగోళ్లకు ముందే రైతులకు దళారుల నుంచి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పెట్టుబడి పేరుతో కొందరు స్థానిక వ్యాపారులు తమపై ఒత్తిడి తెస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న అక్రమాలపై పినపాక మండలం, అకినేపల్లి మల్లారంలో రైతుల ఐక్యతా సమావేశం నిర్వహించారు.ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసిన సమయంలో బిల్లులు, రసీదులు ఇవ్వకుండా కొందరు వ్యాపారులు విక్రయాలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. ముందుగానే పెట్టుబడి సాయం అందిస్తున్నామనే పేరుతో, తాము పండించిన ధాన్యం, ఇతర పంట ఉత్పత్తులను తమ వద్దే, తాము నిర్ణయించిన ధరకే విక్రయించాలని ఒత్తిడి చేస్తున్నారని, దీంతో పంటను స్వేచ్ఛగా విక్రయించుకునే అవకాశం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.పినపాక మండలంలోని జానంపేట, టీ.కొత్తగూడెం, దుగినేపల్లి, ఏడూళ్ల బయ్యారం, ఐలాపురం, సీతంపేట, పినపాక గ్రామాలతో పాటు అకినేపల్లి మల్లారం పరిసర ప్రాంతాల్లో దళారుల జోక్యం అధికంగా ఉందని రైతులు తెలిపారు. ధాన్యం ధర తగ్గించడం, తేమ, తరుగు పేరుతో అదనపు కోతలు విధించడం వల్ల తాము ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోయారు.ధాన్యం కొనుగోళ్లలో ధరలు, తేమ శాతం, తరుగు పేరుతో జరిగే కోతలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.రైతుల సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి, పంటలకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని రైతుల ఐక్యతా సమావేశం కోరింది.

## నూతన ఎస్ఐ పూదరి రఘుకు కాంగ్రెస్ నాయకుల అభినందనలు



**పినపాక, అక్టోబర్ 22 (మనం న్యూస్):** ఏడూళ్ల బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పూదరి రఘును పినపాక మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి సత్కరించి, శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని, ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువయ్యేలా కృషి చేయాలని కోరారు. పోలీసు శాఖ, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం పెంపొందించడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం సర్పంచ్ వాగబోయిన చందర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, కొప్పుల వీరాస్వామి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వి. జంపన్న, ముక్కు వెంకటరెడ్డి, మడిపల్లి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు బియ్యం అందజేత - బీఆర్ఎస్ నేతల ఔదార్యం



**గుండాల,అక్టోబర్ 22(మనం న్యూస్):** గుండాల మండలం లింగగూడెం గ్రామపంచాయతీ చింతలపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్ జిమ్మిడి సాంబయ్య తల్లి గత వారం రోజుల క్రితం మృతి చెందడంతో ఆమె దశదిన కర్మకు 25 కేజీల బియ్యాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అందజేశారు.పార్టీ వార్డు సభ్యుడిగా ఎన్నికై పార్టీ కోసం ఎంతో కృషి చేస్తున్న జిమ్మిడి సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించి పార్టీ తరఫున భరోసా కల్పించామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోకాళ్ళ వీరస్వామి,గడ్డం వీరన్న అన్నారు. పార్టీ అనేది ఒక కుటుంబమని కుటుంబంలో ఒకరికి ఆపద వస్తే అండగా నిలిచే బాధ్యత పార్టీ ప్రతి కార్యకర్తపై ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లింగగూడెం ఉప సర్పంచ్ శోభన్ బాబు,జాడి ప్రభాకర్,కుంజ సుధాకర్,ఈర్ప వెంకటయ్య, జిమ్మిడి సాంబయ్య, జనగం నరసింహారావు, రామ టెంకి అనిల్, రామ టెంకి కృష్ణ, ధనసరి భాస్కర్, గంగాధర్ ప్రమోద్, మొక్క ప్రశాంత్, పాల్గొన్నారు.



## ఎంపీ బలరాం నాయక్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించిన ఇల్లందు ప్యాసింజర్ రైలు సాధన కమిటీ నేతలు

**ఇల్లందు, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** ఇల్లందులో గురువారం మహబూబాబాద్ ఎంపీ మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, ని ఇల్లందు ప్యాసింజర్ ట్రైన్, విషయంలో రైల్వే స్టేషన్ పునర్నిర్మాణం విషయంలో ప్యాసింజర్ రైలు సాధన కమిటీ కన్వీనర్ కంచర్ల శ్రీనివాసరావు, తో పాటు కమిటీ సభ్యులు కలిసి తమ వేదనను ఎంపీ బలరాం నాయక్, కు విన్నవించుకున్నరు,.ఎంపీ,సానుకూలంగా స్పందించి వారం పది రోజుల్లో ట్రైన్ వచ్చే అవకాశం ఉంది. అని అదే ప్రయత్నంలో ఉన్నానని రైలు తప్పనిసరిగా అతి త్వరలో రైలు వస్తుందని ఇల్లందు ప్యాసింజర్, ట్రైన్, విషయంలో పై అధికారులతో చర్చించారని మాకు హామీ ఇవ్వడం జరిగింది. అని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ, బలరాం నాయక్ ని పుష్పగుచ్చాల అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైలు సాధన సమితి కన్వీనర్ కంచర్ల శ్రీనివాస్ రావు, కనుకుల సత్యం హ్యూమన్ రైట్స్ కమిషన్ జిల్లా కార్యదర్శి పంజాల వేణుగోపాల్, ప్రైవేట్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు గౌస్ పాష, జిల్లా మైనార్టీ నాయకులు కొండూరి రామచందర్, ఎక్స్ కౌన్సిలర్ యాకుబ్ షావలి, జిల్లా కార్యదర్శి ఎమ్మెల్ పార్టీ నాయకులు టీపీసీసీ మెంబర్ ఎస్కే జానీ పాషా, సిరాజ్, అవదుర్తి శంకర్, సురేష్, ప్రభు నాథ్, కొడా రీ రాజేందర్, పాల్గొని ఎంపి ని సన్మానించి వినతి పత్రం అందించారు.



## రైతు రుణాలు మాఫీ చేయాలి..

**- ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలి!**
**- ఉమ్మడి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి:**
**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా..**

**ఆళ్లపల్లి, అక్టోబర్ 22 (మనం న్యూస్):** రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. షబీర్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రేసు ఎల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో పంటల దిగుబడులు తగ్గి రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ నేపథ్యంలో ఆళ్లపల్లి, గుండాల మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను మాఫీ చేసి, వారికి ఆర్థిక భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే సమయంలో ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించి, ఎన్నికల విధానంలో మార్పులు, మతతత్వ రాజకీయాల నియంత్రణతో పాటు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే అందుకు అవసరమైన రహదారులు, వైద్య సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అందులో భాగంగా అనిశెట్టిపల్లి నుండి మర్కోడు గ్రామం వరకు డబుల్ రోడ్డు మంజూరు చేసి, మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు 24 గంటలు సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మతతత్వ విధానాలను అడ్డుకోవాలని లేదంటే ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఉద్యమాలను కొనసాగిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, మండల సహాయ కార్యదర్శులు ఎస్కే రహీం, వజ్జ పగడయ్య, ఊకే సమ్మయ్య, వజ్జ ఉమా, మచ్చ చిరంజీవి, తాటి ఎల్లయ్య, పరమ ఇమ్మానియేల్, నదీమ్, ఎల్లబోయిన నవీన్ ఆమీర్, శ్రీరామ్ సమ్మయ్య, బచ్చల రామయ్య, గోగేల లక్ష్మి, వార్డు సభ్యులు, మండల నాయకులు, వివిధ గ్రామ కార్యదర్శులు, పార్టీ సభ్యులు హాజరైనారు.

# ఇల్లందు కొత్త బస్టాండ్ సెంటర్‌లో కొమురం భీం జయంతి వేడుకలు

**- టిఆర్ఎస్, పార్టీ గ్రంథాలయ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్**

**ఇల్లందు, అక్టోబర్ 22 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, బి ఆర్ ఎస్, పార్టీ సీనియర్ నాయకులు దిండిగల రాజేందర్, ఆధ్వర్యంలో గురువారం ఇల్లందు కొత్త బస్టాండ్ సెంటర్ లో ఆదివాసీ ముద్దుబిడ్డ, విప్లవ వీరుడు కొమురం భీం జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దిండిగల రాజేందర్, హాజరై కొమురం భీం చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దిండిగలరాజేందర్,మాట్లాడుతూ.."ఆదివాసీల ఆత్మగౌరవం కోసం, జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహాయోధుడు కొమురం భీం. ఆదిలాబాద్ అడవుల్లో పుట్టి ఆదివాసీ ప్రజల హక్కుల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన త్యాగమూర్తి. ఆదివాసీలకు భూమిపై హక్కు ఉండాలని, అడవి బిడ్డలకు అడవిపై సర్వహక్కులు ఉండాలని నినదించిన గొప్ప నాయకుడు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కేసీఆర్, ప్రభుత్వం కొమురం భీం ఆశయాలకు అనుగుణంగా ఆదివాసీల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసింది. కొమురం భీం జయంతిని అధికారికంగా నిర్వహించి ఆయన చరిత్రను భావితరాలకు



తెలియజేసింది. నేటి యువత కొమురం భీం జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో. టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ శ్రీ సుదర్శన రంగనాథ్ ..బి ఆర్ ఎస్, పార్టీ ఇల్లందు పట్టణ మాజీ అధ్యక్షులు జబ్బర్ భాయ్, ఇల్లందు మండల మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ భావ్ సింగ్, మండల నాయకులు సూర్నపాక సత్యనారాయణ... డేరంగుల పోశం. ములగుండ్ల ఉపేందర్ రావు. రాజ్ కోటీ, మాజీ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ఘాజి, ఇల్లందు పట్టణ నాయకులు రాచపల్లి శ్రీనివాస్, ఈదుల ముత్తయ్య, లలిత్ కుమార్ పాసి, . బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వంగ సునీల్. శ్రీకాంత్ .సన రాజేష్ . తుంగపల్లి మహేష్, గడ్డి శీను, కిషన్ ప్రసాద్ పాసి, ఎస్.కె అమీర్, బజారు సత్యనారాయణ.. ఇల్లందు యువజన నాయకులు . మునిగంటి శివ ..., తెలంగాణ ఉద్యమకారులు రాంలాల్ పాసి, తదితర బి ఆర్ ఎస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కొమురం భీంకు నివాళులు అర్పించారు.

# దుర్గామాత విగ్రహాలు నిమజ్జన సమయంలో భక్తులు రాకుండా చర్యలు చేపట్టండి

**- దుర్గామాత విగ్రహాలు క్రేన్ ద్వారా తీసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోండి**
**- భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**

**భద్రాచలం ,అక్టోబర్ 22( మనం న్యూస్):** తొమ్మిది రోజులపాటు దుర్గాదేవి నవరాత్రులు పూజలు జరుపుకొని భద్రాచలంలోని గోదావరిలో నిమజ్జనానికి విగ్రహాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కాక వివిధ జిల్లాల నుండి వస్తూనే ఉన్నాయని, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగుతుందని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట అన్నారు. గురువారం నాడు భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలలో దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క జిల్లాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా భద్రాచలం గోదావరిలో దుర్గాదేవి విగ్రహాలు నిమజ్జనం చేయడానికి రావడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారులు, ఐటీసీ మరియు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం సభ్యులు సమన్వయంతో దుర్గాదేవి పూజ భక్త మండల్ లకు ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమం జరిపిస్తున్నారని,ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న దుర్గాదేవి విగ్రహాలు చాలా పెద్దవిగా ఉండడంతో నిమజ్జనం చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా అధికారులకు, ఎన్డీఆర్ఎఫ్ బృందం



సభ్యులకు సూచించడం జరిగిందని, విగ్రహాలను క్రేన్ సహాయంతో తీసేటప్పుడు భక్తులు గాని చూడడానికి వచ్చే ప్రజలు గాని ఎవరూ దగ్గరకు రాకుండా చాలా జాగ్రత్తగా వారి వాహనాలలో నుంచి తీసి మెల్లగా గోదావరిలో నిమజ్జనం చేస్తున్నారని అన్నారు. దుర్గాదేవి భక్తమండలి సభ్యులు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి అతి భారీ దుర్గాదేవి విగ్రహాలను సురక్షితంగా నిమజ్జనం చేసే విధంగా అధికారులకు సహకరించాలని, అతి ఉత్సాహానికి పోయి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, దుర్గామాత విగ్రహాలు నిమజ్జనం కాగానే సురక్షితంగా తమ గ్రామాలకు వెళ్ళిపోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో జిపిఈఓ శ్రీనివాస్, ఎం వి ఐ, రెవెన్యూ, ఇరిగేషన్, ఎన్ డి ఆర్ ఎఫ్, పోలీస్, ఐ టి సి బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ ఆలయ ధ్వంసం ఆరోపణలు..

**- యువకుడి ఆత్మహత్యాయత్నం..**

**ఆళ్ళపల్లి, అక్టోబర్ 22 (మనం న్యూస్):** మండలం పరిధిలోని అనంతోగు గ్రామ శివారులోని సమ్మక్క-సారలమ్మ ఆలయాన్ని గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి ధ్వంసం చేసిన సంఘటన మండలంలో చర్చనీయాంశమైంది. అయితే ఆ ధ్వంసం వెనుక అదే గ్రామానికి చెందిన గలిగె నవీన్ ఉన్నాడని పూజారి అఖిల ఆరోపించారు. ఈ ఆరోపణల నేపథ్యంలోనే నవీన్ గురువారం ఉదయం తన చేను వద్ద వరి కలుపు మందు తాగి ఆత్మహత్యకు యత్నించడం చర్చనీయాంశంగా మారింది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. ఆలయ ధ్వంసంపై ఇప్పటికే కేసు నమోదు చేసిన పోలీసులు, ఈ ఘటనపైన ఆరా తీస్తున్నారు.

# కొమరం భీం విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి





**దమ్మపేట,అక్టోబర్ 22(మనం న్యూస్ )** లక్ష్మీనగరం ఆదివాసీ హక్కుల కోసం పోరాడి, జల్--జంగల్--జమీన్ నినాదంతో గిరిజన ప్రజల్లో చైతన్యం నింపిన ఆదివాసీ విప్లవ వీరుడు కొమరం భీం జయంతిని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో నిర్వహించిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు,అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొమరం భీం విగ్రహాన్ని రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,తో కలిసి ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాటి వెంకటేశ్వర్లు,మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల కోసం అలుపెరగని పోరాటంకొమరం భీం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఆదివాసీ పోరాట యోధుడు.1901లో జన్మించిన ఆయన, గోండు గిరిజన సమాజం ఎదుర్కొంటున్న భూమి సమస్యలు, అటవీ హక్కులపై ఆంక్షలు, పన్నుల భారం, అధికారుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం సాగించారు.గిరిజనులు తమ భూముల్లో స్వేచ్ఛగా సాగు చేసుకుంటూ, అడవులపై ఆధారపడి జీవించే హక్కును కాపాడుకోవాలనే లక్ష్యంతో ఉద్యమించారు.జల్--జంగల్--జమీన్ నినాదంతో చైతన్యంనీరు, అడవి, భూమిపై ఆదివాసీలకు హక్కులు ఉండాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన కొమరం భీం, గిరిజనుల ఐక్యత కోసం కృషి చేశారు. నిజాం పాలనలో గిరిజనులు ఎదుర్కొన్న సమస్యలకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటానికి నాయకత్వం వహించారు. అటవీ ప్రాంతాల్లో తన అనుచరులతో కలిసి ప్రతిఘటనను కొనసాగించారు. 1940లో జోడేఘాట్ ప్రాంతంలో నిజాం సైన్యంతో జరిగిన ఘర్షణలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. తన ప్రాణాలను త్యాగం చేసినప్పటికీ, ఆయన ఆశయాలు నేటికీ ఆదివాసీ సమాజానికి స్ఫూర్తినిస్తున్నాయి.కొమరం భీం చేసిన పోరాటం, ఆయన చేసిన త్యాగం ఆదివాసీ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జల్--జంగల్--జమీన్ నినాదం ద్వారా ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆయన సాగించిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. కొమరం భీం ఆశయాలకు అనుగుణంగా ఆదివాసీల హక్కులను కాపాడుతూ, వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన చరిత్రను భావితరాలకు తెలియజేయడంలో ఇటువంటి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలు, జయంతి వేడుకలు ఎంతో కీలకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామస్థులు, గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు,యువత పాల్గొన్నారు.

# ప్రత్యేక చట్టంతో ఉద్యోగాలు భర్తీ చేయాలి

## మంత్రి సీతక్కకు ఏటీఏ వినతి



**దుమ్ముగూడెం అక్టోబర్ 22 (మనం న్యూస్):** ఏజెన్సీ ప్రాంతంలోని 28 యాజమాన్యాల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చట్టం రూపొందించి సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.గురువారం మండల పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్కకు ఏటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు వినతిపత్రం అందజేశారు. గిరిజన సంక్షేమ శాఖలోని 423 భాషా పండిట్,పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏటీఏ నాయకులు కొర్స చిట్టిబాబు,కలం సత్యనారాయణ,పూనెం వెంకటరమణ,వర్స సీతయ్య,మిడియం సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంలో ఆదివాసులకు కల్పించిన అప్పులు కాపాడాలి

## - మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మీడియా బాబురావు



**దుమ్ముగూడెం అక్టోబర్ 22 (మనం న్యూస్):** రాజ్యాంగంలో ఆదివాసులకు కల్పించిన హక్కులను పాలకులు కాపాడాలని భద్రాచలం మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మీడియా బాబురావు అన్నారు. ములకపాడు వై జంక్షన్ లో దుమ్ముగూడెం మండల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో నిర్మించినకుమ్రశీ భీమ్ విగ్రహ ఆవిష్కరణ ఆవిష్క కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాన్ని ఐదవ షెడ్యూలుగా ప్రకటించి కొన్ని హక్కులు కల్పించారని కానీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏజెన్సీ చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఏజెన్సీ ప్రాంతాలను లేకుండా చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఆనాడు కుమ్రం భీమ్ జల్ జంగిల్ జమీన్ పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చారని ఆయన పోరాట స్ఫూర్తితో ఆదివాసి చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆదివాసి పై ఉన్నదని అన్నారు. ఏజెన్సీ చట్టాలను ప్రధానంగా 1/70 చట్టాన్ని సవరించమని, 5వ షెడ్యూల్ ప్రాంతాలను సవరించాలని గిరిజనేతరులు సుప్రీంకోర్టుని ఆశ్రయించారని తెలిపారు. రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో పేర్కొన్న విధంగా ఏజెన్సీ భూములపై ఉన్న చట్టాలను సవరించాలని ఎవరు ఓటును కూడా ఆచరించకూడదని పేర్కొందని కానీ సుప్రీంకోర్టు గిరిజనేతరులు వేసిన పిటీషన్ ఎలా స్వీకరించిందని ఆయన ప్రశ్నించి ప్రభుత్వాలకు నోటీసులు ఎలా ఇచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో కొన్ని ప్రభుత్వ శాఖలలో 100% ఉద్యోగాలు కల్పించే జీవో నెంబర్ మూడు ని కోర్టు రద్దు చేస్తూ ఉంటే పాలకులు స్పందించకుండా నిర్లక్ష్యం వేయించడం కారణంగానే రద్దు అయిందని అన్నారు. గిరిజన కౌన్సిల్ తీర్మానం చేయడం ద్వారా జియో నెంబర్ 3 స్థానంలో కొత్త జీవన తీసుకువచ్చి ఏజెన్సీ నిరుద్యోగులకు 100% ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న సాకుతో 2600 పాఠశాలలు మూత వేయిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని వేదిక మీద ఉన్న మంత్రి సీతక్క తెలుపుతూ ప్రభుత్వం దృష్టికి దీన్ని అడ్డుకోవాలని సూచించారు. ఆర్లగూడెం కమలాపురం ప్రాంతాలలో విమానాశ్రయం నిర్మించడానికి ప్రాథమిక సర్వే జరిగిందని కనీసం ఆ విషయం సంబంధిత ఆదివాసి రైతులకు కూడా తెలియదని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు విమానాశ్రయాలు కాదని భూమి కావాలని అన్నారు. వెంటనే ప్రభుత్వం విమానాశ్రయం నిర్మించాలన్న ఆలోచన విరమించాలని అన్నారు. మంత్రిగారు ప్రాతినిథ్యం వహించి ములుగు జిల్లాలో కూడా ఫారెస్ట్ అధికారులు పోడు సాగు చేసుకుంటున్న రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వేధింపులు చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు రాని పోడు భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేసి భూములకు సాగునీటి వసతులు కల్పించాలని అన్నారు.

# అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

## - సర్వసభ్య సమావేశంలో మండల ప్రత్యేక అధికారి

## - పాల్వంచ మండల సర్వసభ్య సమావేశం నిర్వహణ




**పాల్వంచ, అక్టోబర్ 22 (మనం న్యూస్):** అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి, అభివృద్ధికి బాటలు వేయాలని మండల పరిషత్ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ జి. శ్రీనివాస్, కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ లాల్ సింగ్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, గ్రామాల్లో చేపట్టాల్సిన పనులపై సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల అధికారుల నుంచి ఆయా శాఖలకు సంబంధించిన వివరాలను సేకరించారు. గ్రామపంచాయతీ సర్పంచులు తమ గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు సంబంధించిన సమస్యలపై అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు అందించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామపంచాయతీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయడం అవసరమని ఎంపీడీవో రాజారావు తెలిపారు.

# గిరిజన యువతిపై దాడి

## తండ్రికి తీవ్ర గాయాలు

**పాల్వంచ, అక్టోబర్ 22(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తోగ్గూడెం తండాలో దసరా ఉత్సవాల వేళ అమానుష ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఊగిపోతూ.. కొందరు వ్యక్తులు గిరిజన యువతిపై దాడి చేసి, అడ్డుబోయిన ఆమె తండ్రిని తీవ్రంగా కొట్టారు. ?బాధిత యువతి గ్రామీణ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేసింది. బాధితులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తోగ్గూడెం తండాకు చెందిన కుర్సం పార్వతి (28) అనే గిరిజన యువతి ఈ నెల 21 సాయంత్రం 5:40 గంటల ప్రాంతంలో తండాలో బతుకమ్మ సంబురాలు జరుగుతుండగా, తండ్రి కుర్సం చిన్నరాములుపై స్థానిక యువకులు మద్యం మత్తులో డ్యాన్స్ చేస్తూ నెట్టెషారు. ?దీంతో పార్వతి ఎందుకు నెడుతున్నారని వారించే ప్రయత్నం చేయగా.. అక్కడ ఉన్న భూక్య విజయ రామరాజు, కుర్సం చిన్నారావు, భూక్య ఈశ్వర్, భూక్య చిట్టీ, భూక్య విష్ణు అనే ఐదుగురు వ్యక్తులు కలిసి తనపై అసభ్యకరంగా ప్రవర్తించారు. మద్యం మత్తులో నానా బూతులు తిడుతూ, తమపై దాడికి దిగారని బాధిత యువతి తెలిపింది. అడ్డు వచ్చిన తన తండ్రిని పిడిగుద్దులతో జుట్టు పట్టుకుని ఇష్టానుసారంగా కడుపులో, చాతిపై బలంగా కొట్టారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులు క్రితమే తనకు గర్భసంచి ఆపరేషన్ జరిగిందని, ఆ విషయాన్ని పట్టించుకోకుండా పొట్టపై తన్నడంతో తీవ్రమైన నొప్పితో విలవిల్లాడిపోయానని వాపోయింది. ?స్థానికుల జోక్యంతో తండ్రిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తమ కుటుంబానికి రక్షణ కల్పించి, దాడులకు పాల్పడిన నిందితులపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు పోలీసులను కోరారు. గ్రామీణ ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# కొత్తగూడెం నుంచి తిరుపతికి రైలు సౌకర్యం కల్పించాలి

## - కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్‌ను పునఃప్రారంభించాలి

### ఆర్యవైశ్యులందరూ రైల్వే స్టేషన్‌కు తరలిరావాలి: వందనపు సూర్యప్రకాశరావు



**కొత్తగూడెం, టౌన్ అక్టోబర్ 22 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల రైల్వే ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, కొత్తగూడెం నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతికి రైలు సౌకర్యం కల్పించడంతో పాటు, గతంలో నడిచిన కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలును పునఃప్రారంభించాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరేందుకు ఆర్యవైశ్యులు సిద్ధమవుతున్నారు. ఈ నెల 23వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) శ్రీ గోపాలకృష్ణన్ కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు రానున్న నేపథ్యంలో, ఛాంబర్ తరఫున ఆయనను కలిసి జిల్లా ప్రజల రైల్వే సమస్యలు, ప్రయాణికుల అవసరాలను వివరించి వినతిపత్రం అందజేయాలని నిర్ణయించారు.కొత్తగూడెం నుంచి తిరుపతికి నేరుగా రైలు సౌకర్యం కల్పిస్తే స్వామివారి దర్శనానికి వెళ్లే భక్తులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, అదేవిధంగా కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలును తిరిగి ప్రారంభిస్తే ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ అంశాలతో పాటు ప్రజలకు అవసరమైన ఇతర రైల్వే సౌకర్యాలపై కూడా డీఆర్ఎం దృష్టికి తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెంలోని ఆర్యవైశ్య సభ్యులందరూ శుక్రవారం ఉదయం 9 గంటలలోపు రైల్వే స్టేషన్‌కు చేరుకుని, డీఆర్ఎంను కలిసి రైల్వే సౌకర్యాల సాధన కోసం తమ వంతు సహకారం అందించాలని కొత్తగూడెం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ మాజీ అధ్యక్షుడు వందనపు సూర్యప్రకాశరావు కోరారు. జిల్లా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని రైల్వే సౌకర్యాల సాధనకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.